


# విజయభాను






విశాఖపట్నం, శుక్రవారం 23-07-2021 | VIJAYABHANU DAILY ✱ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 268 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబననే లక్ష్యం

**అక్కచెల్లెమ్మలకు ఆర్థికంగా వాళ్ల కాళ్లమీద నిలబడే పరిస్థితి రావాలి**

**వైఎస్సార్ చేయూత మాదిరిగానే వైఎస్సార్ కాపునేస్తం తీసుకువచ్చాం**

**రెండో ఏడాది కూడా వైఎస్సార్ కాపు నేస్తం అమలు**





అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది 'వైఎస్సార్ కాపు నేస్తం' పథకాన్ని అమలు చేసింది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అర్హులైన 3,27,244 మంది పేద మహిళలకు రూ.490.86 కోట్ల ఆర్థిక సాయాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయం నుంచి నేరుగా లబ్ధిదారుల ఖతాల్లో డబ్బు విడుదల చేశారు. ఈ మొత్తాన్ని బ్యాంకులు పాత అప్పుల కింద జమ చేసుకోకుండా అన్ ఇన్‌కమ్‌బర్డ్ ఖాతాల్లో నగదు జమ చేశారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబననే లక్ష్యం. ఈ రోజు దేవుడి దయ, మీ అందరి చల్లని దీవెనలతో మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. నిరుపేదలుగా ఉన్న కాపు అక్కచెల్లెమ్మలకు ఆర్థికంగా వాళ్ల కాళ్లమీద నిలబడే పరిస్థితి రావాలి. వాళ్లకు ఆర్థిక స్వావలంబన రావాలి అని ఈ పథకాన్ని తీసుకువచ్చాం. వైఎస్సార్ చేయూత మాదిరిగానే వైఎస్సార్ కాపునేస్తం తీసుకువచ్చాం.

**వరుసగా రెండో ఏడాది కాపునేస్తం**

రెండో ఏడాది ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాం. ముఖ్యమైన ఉద్దేశ్యం ఏంటంటే.. ప్రతి ఏటా వరుసగా క్రమం తప్పకుండా ప్రతి అక్కకూ, చెల్లెమ్మకూ తోడుగా ఉంటూ ప్రతి సంవత్సరం రూ.15 వేలు చొప్పున 5 సంవత్సరాలు క్రమం తప్పకుండా ఇస్తే రూ.75 వేలు అక్కచెల్లెమ్మల చేతిలో ఉంటుంది. తన కాలు మీద తను కచ్చితంగా నిలబడగలుగుతారనే గొప్ప ఆలోచనలోంచి ఈ పథకం పుట్టింది. ఇందులో మొట్టమొదటిగా చేయూత ద్వారా ప్రతి ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ

తరువాయి 2లో..

## సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి

**- రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు బొత్స సత్యనారాయణ**



విశాఖపట్నం : రాష్ట్రంలో వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు బొత్స సత్యనారాయణ, ఎంఎ యుడి ప్రత్యేక కార్యదర్శి వై. శ్రీలక్ష్మి "జూమ్ యాప్" ద్వారా గురువారం అమరావతి నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జివిఎంసి నుండి కమిషనర్ డా. జి. సృజన, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు అధికంగా పడుచున్నాయని, కొంతమంది

తరువాయి 7లో..

## ప్రతి గింజకూ డబ్బు చెల్లించాలి




అమరావతి : ఏపీలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, లెక్కలను ప్రభుత్వం గోప్యంగా ఎందుకు ఉంచుతోందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచి ఈ వివరాలను ఎందుకు తొలగించారో రైతులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటనలో విడుదల చేశారు. రైతులకు ధాన్యం సొమ్ములు చెల్లించడంలో ప్రభుత్వం

తరువాయి 2లో..

## 8 ఏళ్ళలో పోలవరంకు ఇచ్చింది 11,182 కోట్లు

**రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



న్యూఢిల్లీ : పోలవరంను జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించిన దరిమిలా 2014 నుంచి ఇప్పటి వరకు కేంద్రం 11,182 కోట్ల రూపాయల నిధులు ఇచ్చినట్లు ప్రణాళిక శాఖ మంత్రి రావు ఇందర్‌జిత్ సింగ్ వెల్లడించారు. ప్రాజెక్ట్‌లోని ఇరిగేషన్ పనులకు మాత్రమే ఈ నిధుల విడుదల జరిగినట్లు ఆయన తెలిపారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పునఃనిర్మాణం పనులతోపాటు ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి మొత్తం 55 వేల 657 కోట్లు ఖర్చవుతుందని సవరించిన అంచనాలు చెబుతుంటే ఎనిమిదేళ్ళ వ్యవధిలో కేంద్రం ఇచ్చింది కేవలం 11,182 కోట్ల రూపాయలు మాత్రమేనని మంత్రి తెలిపిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రాజ్యసభలో వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి గురువారం రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. రాజధాని నగరం(అమరావతి)లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి కోసం 2014 నుంచి 2017 మధ్య కాలంలో కేంద్ర సహాయం కింద 2,500 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర గ్రాంట్ కింద 2014 నుంచి ఇప్పటి వరకు 1750 కోట్లు విడుదల అయ్యాయి. వనరుల మధ్య ఏర్పడిన వ్యత్యాసాన్ని పూడ్చేందుకు

తరువాయి 2లో..

## వైఎస్ఆర్ కాపు నేస్తం 2వ విడత విడుదల




విశాఖపట్నం : రెండవ విడత వై ఎస్ ఆర్ కాపు నేస్తం పథకం క్రింద అర్హులైన కాపు, తెలగ, ఒంటరి మరియు బలిజ కులములకు చెందిన 45 నుండి 60 సంవత్సరముల వయస్సు గల మహిళలకు రెండవ విడత ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కంప్యూటర్ లో బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాలలోకి జమగావించారు. గురువారం ఉదయం వై ఎస్ ఆర్ కాపు నేస్తం పథకం, రెండవ విడత విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వై ఎస్ ఆర్ కాపు నేస్తం 2వ విడత పథకం ద్వారా 3,27,244 మంది

తరువాయి 2లో..



## నేడు సాయంత్రం ద్వితీయ ఇంటర్ ఫలితాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలను రేపు ప్రకటించనున్నారు. రేపు సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ ఫలితాలను విడుదల చేయనున్నారు. పరీక్ష ఫలితాలను examresults.ap.ac.in bie.ap.gov.in results.bie.ap.gov.in results.apcfss.in వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచనున్నట్లు మంత్రి తెలిపారు. కరోనా నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో పరీక్షలు ఉంటాయా? రద్దవుతాయా? అనేదానిపై దాదాపు ఒకటిన్నర నెలలు తీవ్ర ఉత్కంఠ కొనసాగింది. విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలా? లేదంటే పై తరగతుల సబ్జెక్టులు చదువుకోవాలో

తరువాయి 7లో..






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాడి పరిశ్రమ, మత్స్య శాఖ మంత్రి గా డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రమాణ స్వీకారం చేసి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా మంత్రి సీదిరి అప్పల రాజు కు ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్న రంజిత్ ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్ అధినేత అన్నెపు రంజిత్ కుమార్, అన్నెపు సురేష్ కుమార్, కవిటి ఉదయ్ కుమార్, గున మన్మధరావు, మల్లా రవికుమార్ తదితరులు

## విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా నిరోధించాలని ఢిల్లీ పెద్దలకు వినతి



గాజువాక: విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా నిరోధించేందుకు బిజెపియేతర పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వరంగ సంస్థ గానే కొనసాగించే టట్లు కృషి చేయాలంటూ ఢిల్లీలోని బీజేపీయేతర పార్టీ పెద్దలను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ మాజీ రైల్వే మినిస్టర్ పవన్ కుమార్ బన్సల్ ని ఏఐసిసి ఆఫీస్ లో గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులతో కలిసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపాలని గురువారం వినతి పత్రం ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ కోసం అప్పటిలో చేసిన ప్రాణ త్యాగాలు, నిర్వాసితులు, ప్రైవేటీకరణ అయితే ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని వేల కుటుంబాలు బాగా నష్టపోతారని వివరించారు. అలాగే ఢిల్లీలో జంతర్మంతర్ దగ్గర ఆగస్టు 2,3 తేదీల్లో జరిగే మహా ధర్నా లో పాల్గొనాలని దురైశ్వమి రాజా ని దేవన్ రెడ్డి గారి తో పాటు స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. దురైశ్వమి రాజా ని కలిసిన వారిలో గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ శ్రీ తిప్పల దేవన్ రెడ్డి , 69వ వార్డ్ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బోగాది సన్నీ, స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్ , సిహెచ్.నరసింగ రావు , డి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాలమ్మ ఆలయం లో బోనాలు



మధురవాడ : మహావిశాఖ జోన్ 2 పరిధి చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో ఈరోజు ఆషాడ మాసం గురువారం అమ్మవారికి హైదరాబాద్ నుండి వచ్చి మధురవాడ నివాసం ఉంటున్న మల్లారపు జబ్బర్, రాగ చంద్రిక కుటుంబ సభ్యులు హైదరాబాద్ తరహాలో బోనాలు తీసుకొని వచ్చి సాంప్రదాయ బద్ధంగా బోనాలు అమ్మవారికి సమర్పించడం జరిగింది, ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, మూర్తి శర్మ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, పిళ్లా వెంకట రమణ, కేశనకుర్తి అప్పారావు, పిళ్లా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ పౌర్ణమి వేడుకలకు శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం ముస్తాబు



విశాఖపట్నం : ఈ నెల 24వ తేదీ ఆషాడ పౌర్ణమి(గురుపౌర్ణమి) వేడుకల నిర్వహణకు ఇసుక కొండపై వెలసిన శ్రీ సత్యన్నారాయణ స్వామి దేవస్థానంను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బండారు ప్రసాద్ తెలియజేశారు. గురువారం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు స్వామి వారు దర్శనాలు ఉంటాయని కోవిడ్ నిబంధనలను అమలు చేస్తూ దర్శనాలు కల్పిస్తామని ఇందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు.భక్తులు మాస్కులు, గ్లౌజులు ధరించాలని,సామాజిక దూరం పాటించి స్వామి వారిని దర్శించు కోవాలని కోరారు.ఇదివరలో పౌర్ణమి రోజుల్లో కనీసం లక్ష మంది దర్శించుకొనే వారని కోవిద్ వల్ల ఆ సంఖ్య తగ్గిందన్నారు. ఉచిత దర్శనంతో పాటు 20, 200,300 రూపాయలు టికెట్లు కొనుగోలు చేస్తూ స్వామి వారిని దర్శించుకోవచ్చని అన్నారు.భక్తులకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని ప్రత్యేక క్యూ లైన్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.ఆలయంలో నిత్య పూజలు జరుగుతాయని నిత్యం ఉదయం 8గంటలకు వ్రతం జరిపించబడుతుందన్నారు. ఆలయ అర్చకులు ఫణిహారం నరసింహమూర్తి ఆచార్యులు మాట్లాడుతూ ధ్వజస్తంభం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణ చేసినవారికి సర్వ సుఖాలు చేకూరుతాయని యని పౌర్ణమి దీక్ష తో పునీతులు కావాలని కోరారు పౌర్ణమి రోజు ఉదయం నాలుగు గంటలకు పూజలు మొదలవుతాయని ద్వాజస్తంభ పూజలో పాల్గొనే వారు 1116రూపాయలు చెల్లించాలని తెలియజేశారు. శ్రీ సత్యన్నారాయణ స్వామి వారి వ్రతాలు ఉదయం 7, మరియు 10గంటలకు మొదలవుతాయన్నారు.స్వామి వారిని దర్శించుకొని సర్వ శుభాలు పొందాలని కోరారు.

## ప్రతి గింజకూ డబ్బు చెల్లించాలి

విఫలమైందని ఆరోపించారు. ఈ నెలాఖరులోగా ప్రతి గింజకూ డబ్బు చెల్లించాలని.. లేనిపక్షంలో రైతుల కోసం పోరాడతామని హెచ్చరించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్నా డబ్బులెందుకు ఇవ్వడం లేదని నిలదీశారు.

ప్రభుత్వం రైతులకు రూ.3 వేల కోట్లకు పైగా బకాయి పడిందని పవన్ అన్నారు. రబీ సీజన్లో కొనుగోలు చేసిన ధాన్యానికి ఉభయ గోదావరి జిల్లాల్లోనే రూ.1800 కోట్ల వరకూ బకాయిలు ఉన్నాయని ఆక్షేపించారు. గతంలో రైతుల కోసం కాకినాడలో 'రైతు సౌభాగ్య దీక్ష' చేపడితేనే ప్రభుత్వం దిగి వచ్చి రైతులకు సొమ్ములు జమ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రబీ డబ్బులు వస్తేనే ఈ సీజన్లో పంటకు పెట్టుబడి ఉంటుందన్నారు. బకాయిల కారణంగా కోనసీమలోని గ్రామాల్లో రైతులు పంట వేయబోమని క్రాప్ హాలిడే ప్రకటించారని పవన్ గుర్తు చేశారు. జొన్న, మొక్క జొన్న కొనుగోలు విషయంలోనూ రైతులను పార్టీలవారీ విడదీయడం దురదృష్టకరమని పవన్ కల్యాణ్ దుయ్యబట్టారు. అధికార పార్టీకి మద్దతుగా ఉన్నవారి నుంచే పంటను కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పండించే పంటకు, తినే తిండికీ పార్టీ రంగులు పులమడం దిగజారుడుతనమేనని పవన్ విమర్శించారు. నకిలీ విత్తనాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు.

## వైకాపా కండువా వేసుకున్న వార్డు బీజేపీ అధ్యక్షుడు గేదెల గంగా మహేష్

గాజువాక: నియోజకవర్గంలోని 88వ వార్డు బి.జె.పి. అధ్యక్షుడు గేదెల గంగా మహేష్ తన బి.జె.పి. పార్టీ సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేసి

వై.యస్.ఆర్.సి.పిలో చేరారు. స్టీల్ ప్లాంటు ను ప్రైవేటీకరిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయానికి నిరసనగా మన స్తాపం చెంది బి.జె.పి. పార్టీ కి రాజీనామా చేసి స్థానిక గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సమక్షంలో వై.యస్.ఆర్.సి.పి. లో జాయనయినట్టు ఆయన తెలిపారు. తనతో పాటుగా తన మద్దతు దారులు అభిమానులు బి.జె.పి. కార్యకర్తలు వై.యస్.ఆర్.సి.పి. లో చేరినట్లు దృవీకరించారు. ఈ కార్య క్రమంలో 88వ వార్డు వై.యస్.ఆర్.సి.పి. ఇంచార్జీ గంర్రెడ్డి మహా లక్ష్మి నాయుడు, రాష్ట్ర రజక సంఘం డైరెక్టర్ ఈగల పాటి యువ శ్రీ, పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## వర్షాకాలం లో వృధాగా పోయే నీరుని ఇంకుడు గుంతలతో కాపాడుకోవడం అవసరం



విశాఖపట్నం : ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖ లో రానున్న రోజుల్లో తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొనే పరిస్థితులు ఉంటాయని పర్యావరణ శాస్త్రవేత్తలు చెప్పున్న తరుణంలో ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు ను ఏర్పాటు చేసుకుంటే మంచిదని , ఇప్పటికే పలు రాష్ట్రాలు దీనిని ఒక మహా యజ్ఞంలా చేస్తున్నాయని, విశాఖ లో కూడా నగర మేయర్ మరియు కమీషనర్ తో కలిసి ఒక మాస్టర్ ప్లాన్ తో ముందుకు కొనసాగేందుకు పర్యావరణ ప్రేమికులై మరియు యువత ముందుకు రావాలని , మన నీరు మన విశాఖ అనే ఈ ప్రాజెక్ట్ కు అందరు సహకరించాలని మరిన్ని వివరాలకు 9912999949 నంబర్లో సంప్రదించ్చవొచ్చని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ వీరుమామ తెలిపారు .

## 60వ వార్డులో భారీ సంఖ్యలో పందులు పట్టివేత

### - హర్షం వ్యక్తం చేసిన స్థానికులు



ములగాడ : 60 వ వార్డ్ కార్పొరేటర్ పి వి సురేష్ చొరవతో పందులు పట్టుకొనే కార్యక్రమం గురువారం తెల్లవారుజామున 3:30 గంటలకు చేపట్టారు.

జివియంసి ప్రధాన పశువైద్య అధికారి కిషోర్ సహకారంతో షుమారు 95 పందులు పట్టుకోవడం జరిగింది. నిత్యం వార్డులోని పలు ప్రాంతాలతో పాటు, శ్రీహరిపురం గుల్లల పాలెం మహాత్మా గాంధీ మార్కెట్ సముదాయం వద్ద పందులు అధిక సంఖ్యలో సంచారం పెరగడంతో స్థానికులు పలు ఇబ్బందులకు లోనవుతున్నారు.

దీంతో స్థానికులు అభ్యర్థన మేరకు సమస్య పరిష్కారానికి కార్పొరేటర్ పి వి సురేష్ జీవీఎంసీ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

గతంలో కూడా ఈ కార్యక్రమం చేయడం జరిగిందని అయితే ఈ సారి చెన్నై నుంచి వచ్చిన ప్రత్యేక బృందంతో భారీ ఎత్తున పందులు పట్టుకోవడం జరిగిందని పీవీ సురేష్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబననే లక్ష్యం

అక్కచెల్లెమ్మలకు తోడుగా ఉండే కార్యక్రమం చేశాం. రూ.18,750 చొప్పున 45 నుంచి 60 సంవత్సరాల వయస్సులో ఉన్న అక్కచెల్లెమ్మలకు వరుసగా నాలుగేళ్లు పాటు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. 60 యేళ్లు దాటిపోతే వాళ్లకు పెన్షన్ వర్తిస్తుంది. వారికి ఈ రూపంలో మేలు జరుగుతుంది.

45 నుంచి 60 ఏళ్లు మహిళలు వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడగలుగుతారు అనే దృక్పథంతో అడుగులు ముందుకు వేశాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు తోడుగా చేయూత పథకంలో మల్టీ నేషనల్ కంపెనీలతో టై అప్ చేసే కార్యక్రమం చేశాం. వాళ్లకు మరింత వ్యాపార అవకాశాలు మెరుగుపర్చాలన్న తపనతో రిలయన్స్, ఐటీసీ, పీ అండ్ జీ, హిందుస్తాన్ లీవర్, అమూల్ వంటి కంపెనీలతో భాగస్వామ్యం చేశాం.ఈ పెద్ద కంపెనీలు చేయగా మిగిలిన వాళ్లందరికీ కూడా ఏటా రూ.15వేలు ఇస్తూ వెళితే వ్యాపార దృక్పథంతో అడుగులు వేసే పరిస్థితి వస్తుంది. తద్వారా వారు ప్రణాళిక వేసుకోగలుగుతారు. వ్యాపారాలు చేసుకోవాలన్న ఆలోచన వారికి కలుగుతుంది. ఏ నెల్లో ఇస్తున్నాం అన్నది ముందుగానే చెప్తున్నాం, వారిలో భరోసాను కల్పిస్తున్నాం. ప్రభుత్వం మాట చెపితే కచ్చితంగా ఇస్తుందనే నమ్మకం ఎప్పుడైతే ఉంటుందో, తద్వారా ఆర్థికంగా వారు ప్రణాళిక వేసుకోగలుగుతారు.

### కుటుంబ బరువు మోసే త్యాగమూర్తులు

అలాంటి కార్యక్రమంలో భాగంగానే 45 నుంచి 60 యేళ్ల వయసులో అత్యంత బాధ్యతాయుతంగా ఉండే అక్క, చెల్లెమ్మల చేతిలో పెడితే అది నేరుగా కుటుంబానికే ఉపయోగపడుతుంది. ఈ వయస్సుల్లో ఉన్నవారు త్యాగమూర్తులు, కుటుంబ బరువు బాధ్యతలను మోస్తున్నవారు. వాళ్లకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతోనే వాళ్ల చేతుల్లో నేరుగా డబ్బులు పెట్టే గొప్ప కార్యక్రమానికి నాంది పలుకుతూ వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేస్తున్నాం.

### మేనిఫెస్టోలో చెప్పకపోయినా....

వైయస్సార్ కాపు నేస్తం ద్వారా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన 45%--%60 సంవత్సరాల వయస్సులో ఉన్న ప్రతి అక్క, చెల్లెమ్మకు ఐదేళ్ల కాలంలో రూ.15వేలు చొప్పున రూ.75వేలు నేరుగా వాళ్ల చేతుల్లోనే పెడుతున్నాం. ఈ కార్యక్రమం మన మేనిఫెస్టోలో చేస్తామని చెప్పకపోయినా కూడా ఇది చేస్తే బాగుంటుందని అమలు చేస్తున్నాం. నిండు మనస్సుతో కాపు అక్క,చెల్లెమ్మలకు మంచి జరగాలని చేపట్టిన కార్యక్రమమిది.

గత ప్రభుత్వ పాలనలో ఈ సందర్భంగా మరో విషయం గుర్తు తెచ్చుకోవాలి, మీకు చెప్పాలి. ఇంతకు ముందు గత ప్రభుత్వ పరిపాలనలో ఇదే కాపుల సంక్షేమం కోసం గతంలో సంవత్సరానికి రూ.1000 కోట్లు ఇస్తామని చెప్పి, కనీసం రూ.400 కోట్లు కూడా ఇవ్వని గత ప్రభుత్వ పరిస్థితిని ఒక్కసారి గుర్తుచేసుకోమని ప్రతి అక్కకు, చెల్లెమ్మకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రెండేళ్ల కాలంలో ఈ రెండు సంవత్సరాల కాలంలో మీ అందరి చల్లనిదీవెనలతో ఏర్పడిన మీ అందరి ప్రభుత్వం, మీ అన్న, తమ్ముడి ప్రభుత్వం అక్షరాలా రూ.12,126 కోట్లు నేరుగా కాపు అక్కచెల్లెమ్మలు, సోదరుల చేతుల్లో పెట్టగలిగాం. ఈ రోజు 3,27,244 మంది అక్కచెల్లెమ్మలకు వైయస్సార్ కాపునేస్తం కార్యక్రమంలో బటన్ నొక్కిన వెంటనే నేరుగా రూ.490.86 లక్షల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లోకి జమ అవుతాయి. ఈ రెండు సంవత్సరాల్లో అక్షరాల వివిధ పథకాల ద్వారా 59,63,308 మందికి గత ప్రభుత్వం కన్నా ఎక్కువగా 15 రెట్లు మేర రూ. 12,126.78 కోట్లు సహాయం చేశాం. ఈ డబ్బులను పాత అప్పులకు, బకాయిలకు జమచేసుకోవద్దని బ్యాంకులతో ఇప్పటికే మాట్లాడాం. కాపు నేస్తం అనే ఒక్క కార్యక్రమం ద్వారా ఈ రెండు సంవత్సరాల్లో చూస్తే... గత ఏడాది 3,27,349 మందికి రూ. 491.02 కోట్ల మేర లబ్ధి చేకూరింది. రెండేళ్లలో మొత్తంగా దాదాపుగా రూ. 982కోట్లు వారి చేతుల్లోనే పెట్టడం జరుగుతుంది.

వివిధ పథకాలు-లబ్ధి వివిధ పథకాల కింద ఈ రెండు సంవత్సరాల కాలంలోనే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్( డీబీటీ), నాన్ డీబీటీల ద్వారా 59,63,308 మందికి మేలు జరిగేలా రూ. 12,126.78 కోట్ల మేర కాపులకోసం ఖర్చు చేశాం అని సగర్వంగా తెలియజేస్తున్నాం. ఈ రెండు సంవత్సరాల కాలంలోనే కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల సంక్షేమం కోసం వివిధ పథకాల ద్వారా మన ప్రభుత్వం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ అంటే నేరుగా వారి అకౌంట్లలోకి పంపించిన కార్యక్రమాల ఖాతాల వివరాలను పరిశీలిస్తే...

- వైఎస్సార్ రైతు భరోసా కార్యక్రమం ద్వారా 7,85,700 మంది లబ్ధిదారులకు రూ.2550 కోట్లు ఖర్చు చేశాం.
- వైఎస్సార్ పెన్షన్ కానుక 4,11,331 లబ్దిదారులకు రూ. రూ.2384 కోట్లు.
-జగగన్న అమ్మఒడి 3,81,185 మంది లబ్దిదారులుకు రూ.1143 కోట్లు.
-వైఎస్సార్ కాపునేస్తం ద్వారా 3,27,349 మంది అక్కచెల్లెమ్మలకు రూ.982 కోట్లు.
-వైఎస్సార్ ఆసరా ద్వారా 7,04048 మంది అక్కచెల్లెమ్మలకు రూ.654 కోట్లు ఇవ్వగలిగాం.
-జగనన్న విద్యాదీవెన ద్వారా 1,28,119 మందికి రూ.354 కోట్లు
-వైఎస్సార్ ఉచిత పంటలబీమా ద్వారా 3,04,451 మంది రైతన్నలుకు రూ.371 కోట్లు
-జగనన్న వసతి దీవెన ద్వారా 96,739 మంది అక్కచెల్లెమ్మలకు రూ.189 కోట్లు.
-వైఎస్సార్ సున్నావడ్డీ కింద 8,42,854 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 202 కోట్లు
-రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీ కింద 1,71,360 మంది రైతన్నలకు రూ.132 కోట్లు
-వైఎస్సార్ బీమా ద్వారా 8151 మంది రైతన్నలకు రూ.132.87 కోట్లు
-వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు ద్వారా 5,42,523 రైతన్నలకు రూ.102 కోట్లు.
-వైఎస్సార్ వాహనమిత్ర పథకం ద్వారా 29957 మంది అన్నదమ్ములకు రూ.84 కోట్లు
-విదేశీ విద్యాదీవెన ద్వారా 533 మందికి రూ.29.45 కోట్లు
-డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యఆసరా కింద 37765 మందికి రూ. 22.85 కోట్లు
-జగనన్న చేదోడు ద్వారా 14,121 మంది రూ.14 కోట్లు
-వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా కూడా 2577 మందికి రూ.12.40 కోట్లు వాళ్ల చేతిలో పెట్టాం.

ఒక్క రూపాయి అవినీతి, వివక్ష లేకుండానే

నేరుగా బటన్ నొక్కి ఆధార్ నెంబర్తో సహా, ఒక్క రూపాయి అవినీతి లేకుండా, వివిక్షకు తావులేకుండా పారదర్శకంగా చేశాం. ప్రతి లబ్ధిదారుడికిమేలు జరిగేలా చేశాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ మేలు జరగాలి, అనర్హత ఉన్నవారికి వెళ్లకూడదన్న లక్ష్యంతో పనిచేశాం. అక్షరాలా 47,88,663 మందికి నేరుగా రూ.9359 కోట్లు ట్రాన్స్ఫర్ చేశాం.

ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రవాణా, ఐ అండ్ పీఆర్ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం, ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషగిరి, ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, జక్కంపూడి రాజా, జంగాలపల్లి శ్రీనివాసులు, బీసీ సంక్షేమశాఖ స్పెషల్ సీఎస్ జి.అనంతరాములు, ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఐ శ్రీనివాస శ్రీనరేష్, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## 8 ఏళ్ళలో పోలవరంకు ఇచ్చింది 11,182 కోట్లు

2014 నుంచి 2017 మధ్య కాలంలో ప్రత్యేక సాయం కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 3979 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఇవన్నీ కూడా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం కింద ఇచ్చిన హామీలలో భాగంగా నెరవేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల వివరాలను కూడా మంత్రి సవివరంగా తన జవాబులో పొందుపరచారు. ఏప్రిల్ 2018 నుంచి మార్చి 2019 వరకు రాష్ట్రంలో 88 కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత పథకాల అమలు కోసం 10,632 కోట్ల రూపాయలు విడదలైనట్లు మంత్రి తెలిపారు. ఏప్రిల్ 2019 నుంచి మార్చి 2020 వరకు రాష్ట్రంలో 84 కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం 11,112 కోట్ల రూపాయల నిధులు విడుదల అయ్యాయి. ఏప్రిల్ 2020 నుంచి మార్చి 2021 వరకు 79 కేంద్ర పథకాల అమలు నిమిత్తం 12,904 కోట్లను కేంద్రం విడుదల చేసింది. ఏప్రిల్ 2021 నుంచి జూలై 2021 వరకు రాష్ట్రంలో అమలు చేస్తున్న 31 కేంద్ర పథకాల కోసం 1,794 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.

## వైఎస్ ఆర్ కాపు నేస్తం 2వ విడత విడుదల

అర్హులైన పేద అక్క చెల్లెమ్మలకు 490.86 కోట్లు ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొరపాటున ఎవరైనా లబ్ది పొందలేకపోతే అక్కడి గ్రామ/వార్డు సచివాలయాలలో సంప్రదించి వివరాలు సమర్పించి లబ్దిపొందవచ్చని తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో ఈ పథకం ద్వారా 2వ విడతలో 21,177 మంది లబ్దిదారులకు 3176.55 లక్షల రూపాయలను ఆర్థిక సహాయాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ తెలియజేశారు. తదుపరి జిల్లా కలెక్టరు రూ. 31,76,55,000/- ల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయరు గొలగాని హరి వెంకటకుమారి, జి.వి.ఎం.సి కమిషనర్ డా. జి.సృజన, పాయకరావుపేట ఎం ఎల్ ఎ గొల్ల బాబురావు, అనకాపల్లి ఎం ఎల్ ఎ, గుడివాడ అమర్ నాద్ అధికారులు, మహిళలు పాల్గొన్నారు.త

## భూలోక మాత అమ్మవారికి

# బంగారు వస్తువులు సమర్పణం

చోడవరం : మండలంలోని రాయపు రాజు పేట గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ భూలోక మాత అమ్మవారికి బంగారు ముక్కెర, మరియు ముక్కుపుడకను అనకాపల్లి కి చెందిన బీశెట్టి జగన్నాధ రావు, లక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా గురువారం వచ్చి అమ్మ వారికి కానుకగా సమర్పించారు.

ఆలయ అర్చ కులు శాస్త్రయుక్తంగా పూజలు నిర్వహించి అనం తరం భూలోక మాత అమ్మవారికి అలం కరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బొడ్డేడ రాము నాయుడు గ్రామ సర్పంచ్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్ తో పాటు స్థానిక పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



రాయపు రాజుపేట లో భూలోక మాత అమ్మవారికి పూజలు చేస్తున్న జగన్నాధరావు, లక్ష్మి దంపతులు

## విశాఖ ఉక్కు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలంటూ

## ఎంపీ జి.వి.ఎల్ నరసింహారావుకు వినతి



గాజువాక: విశాఖ ఉక్కు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపీ జి.వి.ఎల్ నరసింహారావుకు వినతి పత్రాన్ని సమర్పించారు. బీజేపి ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ నాయక త్వంలో గాజువాక బీజేపి నాయకులు కర్ణం రెడ్డి నర్సింగరావు, ఉక్కు నిర్వాసిత నాయకులు గురువారం ఢిల్లీలోని ఎంపీ నర్సింహారావు ను కలిసి ఉక్కు నిర్వాసితులకు న్యాయం చేయా లని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఉక్కు నిర్వాసితుల సంఘం అధ్య క్షులు పితాన భాస్కరరావు, సెక్రటరీ ఉమ్మడి అప్పారావు, నిర్వాసితు కాంట్రాక్టర్ లేబరు సంఘం అధ్యక్షులు గల్లా రామకృష్ణ, ఉపాధ్య క్షురాలు ధనలక్ష్మి, నాయకులు గొంతిన నరసింగరావు, అండిబోయిన శ్రీనివాసరావు, గాజువాక బీజేపి నాయకులు బొండా యల్లాజీరావు, వెన్నా శ్రీరాంమూర్తి, కిలాన ముసలయ్య, పుష్పలత తదితరులు ఉన్నారు.

## శేషపాన్పు పై జగన్నాథస్వామి వారు



జగన్నాథ స్వామి వారిని దర్శించుకుంటున్న ప్రముఖ న్యాయవాది కాంద్రేగుల డేవిడ్ తదితరులు

చోడవరం : పట్టణంలోని కేశవ స్వామి వారి ఆలయ ఉప ఆలయంలో జరుగుతున్న జగన్నాథ స్వామి అవతార మహో త్సవాల్లో భాగంగా బుధవారం తొలి ఏకాదశి రోజున( రంగనాథ స్వామి) శేష పానుపు పై జగన్నాథ స్వామి వారు భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన్ రామకృష్ణమా చార్యులు, సుదర్శన్ సీతారామాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష అలంకరణ నిర్వహించి పూజల అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. స్వామివారి అవతారాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపాలని

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి కి వినతి



గాజువాక : ఢిల్లీలో రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయి రెడ్డి ని గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులతో కలిసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపాలని గురువారం వినతి పత్రం ఇచ్చారు. అలాగే ఢిల్లీలో జంత ర్మంతర్ దగ్గర ఆగస్టు 2,3 తేదీల్లో జరిగే మహా ధర్నా లో పాల్గోవాలని విజయ రెడ్డిని దేవన్ రెడ్డి తో పాటు స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. విజయసాయి రెడ్డిని కలిసిన వారిలో గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి తో పాటు, 69వార్డ్ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బోగాది సన్నీ, స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్, డి.ఆదినారాయణ, సిహెచ్. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర ధరలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ తగ్గించాలని నిరసన



పాడేరు : గుత్తులపుట్టు లో రోడ్డు మీద కూర్చొని నిత్యావసర సరుకులు తగ్గించాలని నిరసన చేసిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి రాష్ట్రంలో చూస్తుంటే నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి అంటుకునే సమయం వచ్చిందని ఎందుకంటే వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం ధరలు పెంచుకుంటూ పోతూ సామాన్యుడు నడ్డి విరిగేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఏ ద్దవా చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధరలు తగ్గించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది లేదంటే ప్రజలు చెప్పాల్సిన సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెప్తారని ఈ కార్య క్రమంలో చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి. ఈశ్వరి. (మాజీ ఎమ్మెల్యే)కొడా. వెంకట సురేష్ కుమార్. వంతల పుష్ప. శ్రీను. వెంకట ప్రసాద్. యశో దమ్మ. మరియు పార్టీ కార్యకర్తలు. నాయకులు పాల్గొన్నారు.

## నెడ్ కాప్ ఛైర్మన్ గా నియమితులైన

## కె.కె.రాజుకి జివియంసి కార్పొరేటర్లు

## అభినందనల వెల్లువ



విశాఖపట్నం : నెడ్ కాప్ ఛైర్మన్ గా నియమితులైన కె.కె.రాజు ను జివియంసి కార్పొరేటర్లు కందుల నాగరాజు, విల్లూరి భాస్కరరావు, మొహ్మద్ సాదిక్ లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. గురువారం కె.కె.రాజును అయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. సమర్థుడైన కె.కె.రాజు ఆధ్వర్యంలో నెడ్ కాప్ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి కి, విజయసాయిరెడ్డికి ఆత్మీయునిగా పార్టీ కోసం ఎంతో శ్రమిస్తున్న ఆయనకు సముచిత స్థానం దక్కిందన్నారు.

# అప్పన్న దూడల దొంగ పట్టివేత

## స్టేషన్ కు తరలింపు



సింహాచలం : సింహాద్రి నాధుని కి భక్తులు మొక్కుగా సమర్పించిన దూడలను కొందరు అక్రమార్కులు దొంగిలించి కబేళాలకు తరలిస్తున్నారు. అందుకు నిదృనంగా గురువారం పాత గోశాలలో ఉంచినఆవులు దూడలను దొంగి లించేందుకు దుండగులు ప్రయత్నించగా వారిపై గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడమైనది. దొంగిలించేటప్పుడు ఒకర్ని పట్టుకుని పోలీసులకు దేవస్థానం సిబ్బంది పోలీసులకు అప్పగించడం జరిగింది. మరొకరు తప్పించుకున్నారు. ఈ ఘటనపై లిఖిత పూర్వతంగా ఫిర్యాదు చేశారు.



### ఈ పంట నమోదు తప్పనిసరి

అచ్యుతాపురం : ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని యలమంచిలి డివిజన్ సహాయ వ్యవసాయసంచాలకులు మాణి క్యాంబిక , తహశీల్దార్ రాంబాయి అన్నారు . గురు వారం మండలంలో చీమలాపల్లి, హరిపాలెం గ్రామా లలో వారు ఈ పంట నమోదు విధానాన్ని పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి పి.రంగాచారి, వ్యవసాయ విస్తరణాధికారి కె.బి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

# ఇ ఆఫీస్‌తో పారదర్శకత, వేగవంతమైన సేవలు సాధ్యం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఉద్యోగులనుద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్సిటీ : ఇ ఆఫీస్‌తో పారదర్శకంగా, వేగవంతమైన సేవలు సాధ్యపడతాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో వర్సిటీలో బోధనేతర ఉద్యోగులు, అధికారు లను ఉద్దేశించి ఆయన ఇ ఆఫీస్‌పై మాట్లాడారు. ఉద్యోగుల్లో జవాబుదారీతనం, బాధ్యత పెరుగుతాయన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి చోదక శక్తిగా బోధనేతర సిబ్బంది నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

విశ్వవిద్యాలయం లక్ష్యానికి అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాని రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్. నిబద్ధత, కష్టించే తత్వం అలవరచుకోవాలని సూచించారు. ఉద్యోగులు నిరంతర అధ్యయ నకారులుగా నిలవాలని సూచించారు. ఇ ఆఫీస్‌తో నిర్ణయాలు వేగ వంతం అవుతాయన్నారు. పరిపాలనా సౌలభ్యం సాధ్యపడు తుందన్నారు. ఇ ఆఫీస్ పనితీరును కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమా సుధ వివరించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ అధికారి డి.వనజా రాణి తదితరులు ప్రసంగించారు.

# గిరిపౌర్ణిమ నాడు అప్పన్న ఆలయంలో ఢిల్లీ విజయ ఉత్సవం



సింహాచలం : ఢిల్లీ నవాబు కొలువులో అతనితో వాదించిన విశిష్టాద్వైత మత స్థాపకులు, మానవ తత్వ ప్రచారకులు భగవద్రామానుజాచార్యులు విజయాన్ని సాధించినందుకు గుర్తుగా ప్రతి ఏటా ఆషాడమాస పూర్ణిమనాడు ఢిల్లీ విజయం అనే ఉత్సవాన్ని వైష్ణవ దేవాలయాల్లో జరుపుకోవడం ఆచారం.

అదే క్రమంలో ఈ నెల 24వ తేదీన సింహాద్రి అప్పన్న ఆలయంలో ఢిల్లీ విజయోత్సవాన్ని నిర్వహించ నున్నారు. శతాబ్దాల క్రితం ఢిల్లీని పరిపాలించిన నవాబు పలు హిందూ ఆలయాలపై తమ సేనలతో దండయాత్రలు జరిపిన క్రమంలో తమిళనాడులోని మేల్‌కోట్‌లోని తిరు నారాయణ స్వామి దేవాలయంలో నిత్య పూజలు అందుకునే యతిరాజ సంపత్కుకుమారుల ఉత్సవ మూర్తులను కూడా తన వశం చేసుకున్నాడు. దాంతో ఆలయ నిర్వహణకు ఇబ్బందులు రావడంతో భగవద్రామానుజాచార్యులు ఢిల్లీ నవాబు కొలువుకు వెళ్లారు. ఆ సమయంలో నవాబుతో వేదాంత విషయాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఆ క్రమంలో నవాబును రామానుజా చార్యులు తన విద్య వినయ ప్రవపత్తు లతో వాదించి విజయాన్ని సాధించగా తమ సేనలు దొంగిలించిన విగ్రహాలను తీసుకు వెళ్లడానికి నవాబు అనుమతించారు. తమ దేవాలయం లోని సంపత్కు మారుల విగ్రహాల కోసం రామానుజులు వెదకగా వాటితో నవాబు కుమార్తె వేరొక గదిలో ఆడుకోవడాన్ని గుర్తించారు.

వాటిని అడగ్గా ఇవ్వడానికి ఆమె నిరాకరించి సంపత్కుమారులతో వివాహం చేయా లని షరతు విధిస్తుంది. అందుకు రామా నుజులు సమ్మతించి వాటిని ఆమెతోపాటుగా మేల్ కోట్‌లోని తిరునారాయణస్వామి ఆలయానికి తీసుకు వచ్చి ఆమె కోరిక మేరకు వివాహం జరిపి వాటిని ఆలయంలో పునఃప్రతిష్ట జరిపిన రోజు ఆషాడ పూర్ణిమ కావడంతో ప్రతి ఏటా ఢిల్లీ విజయం పేరుతో ఉత్సవాన్ని నిర్వహించడం సంప్ర దాయంగా వస్తోంది. ఈ ఉత్సవం ఈ నెల 24వ తేదీన సాయంత్రం 4గంటల సమయంలో దేవాలయ బేడా మండపంలో ఈశాన్య దిక్కున హంసమూలన గల రామానుజా చార్యుల విగ్రహం వద్ద వైభవంగా నిర్వహించ నున్నారు.

# మృతిని కుటుంబానికి

# వైస్సార్ బీమా నగదు అందజేత



గాజువాక : జీవీఎంసీ పరిధి 66వ వార్డు బీసీ రోడ్డులో నివాసముంటున్న ఆదిరెడ్డి వెంకటేష్ అనే వ్యక్తి బుధవారం దురదృష్టవశాత్తు అనా రోగ్యం కారణంగా మరణించడం జరిగింది. ఆ కుటుంబాన్నీ వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపి ఈ కుటుంబ పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా మృతుడి కుటుంబానికి వైయస్సార్ బీమా పథకం కింద తక్షణ అవసరం ఖర్చుల నిమిత్తం 10,000/- రూపాయలు అందజేశారు. మిగిలిన 1,95,000 రూపాయల మృతుడి కుటుంబానికి బ్యాంకు ఖాతా ద్వారా జమచేయపడుతుందని తెలియ జేశారు. అలాగే ఆయన భార్యకు వితంతువు పింఛను కూడా వచ్చేలా చేస్తానని ఆ కుటుం భానికి అలాగే వారి ఇంట్లో ఉన్న పిల్లలకు కూడా తమవంతుగా ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనరటీ సెక్రటరీ ఎస్ఎండి గౌస్, మోతి, దేముడుబాబు, ప్రసాద్, బీసీ రోడ్డు సచివాలయ అడ్మిన్ సత్యవతి,వెల్ఫేర్ వెంకట లక్ష్మి, వలంటరీ వార్డు ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# పేద కాపు మహిళల అభివృద్ధి కోసమే వైఎస్ఆర్ కాపు నేస్తం



అచ్యుతాపురం :సీఎం జగన్ మోహన్ రెడ్డి పేద కాపుమహిళల అభివృద్ధి కోసమే వై ఎస్ ఆర్ కాపునేస్తం ప్రవేశపెట్టారని ఎంపీపీ అభ్యర్థి కోనా బుజ్జి అన్నారు. గురువారం మండల వెలుగు కార్యలయంలో వై ఎస్ ఆర్ కాపునేస్తం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాపునేస్తం ద్వారా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన 1639 లబ్దిదారులకు రూ. 245.85 లక్షలు కాపునేస్తం అందిస్తున్నట్లు తెలిపారు . అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణ, వైసీపీ నాయకులు పిన్నంరాజు వాసు, నర్మాల కుమార్, కొరుపోలు చిన్నారావు , దేశంశెట్టి శంకరరావు, వడిశల శ్రీనివాసరావు, శనివాడ జువ్వాలనాయుడు, తోట వెంకటేష్, మోటూరు సంజీవ్, గండిబోయిన వెంకట్, గొర్లె రామజోగి, ఎపిఎం పద్మ, మహిళలు తదితరులు ఉన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సంస్కృతానికి అగ్రాసనం

కాకతీయ రాజుల్లో గణపతిదేవుడి తర్వాత కుతుబ్‌షాహీ కాలంలో కొంత కాలం మాత్రమే ఆంధ్ర ప్రాంతాలు ఏకఛత్రాధిపత్యం కింద ఉన్నాయి. ఆంధ్రభాషను మాట్లాడే ప్రజలందరినీ ఏకఛత్రం కిందకు తెచ్చిన మొదటి వారు కాకతీయులే. ఈ కాలంలోనే ఓరుగల్లుకు ఆంధ్రనగరి అని పేరు వచ్చింది.

కాకతీయులు ఆంధ్రప్రాంతాలను పాలిస్తూ ఆంధ్రాభిమానం కలిగి ఉన్నవారు సంస్కృత భాషను అభిమానించి, సంస్కృత భాషలో శాసనాలను వేయించారు. అప్పటికి ఉత్తరభారతం తురుష్కుల చేత ఆక్రమించబడింది. సంస్కృత సాహిత్యాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పుడు సంస్కృత భాష దక్షిణ దేశానికి వలస వచ్చింది. ఎందరో సంస్కృత కవి పండితులు దక్షిణ దేశ రాజులను ఆశ్రయిం చారు. అట్లా ఆదరించిన ప్రభువుల్లో కాకతీయులు అగ్రభాగాన కలరు. అగస్త్యుడు అనే గొప్ప సంస్కృత పం డితుడు ఓరుగల్లు అనే నగరం బయట పెద్ద ఆశ్రమాన్ని నిర్మించుకున్నాడు. అతని వద్ద ఎంతో మంది సంస్కృత విద్యార్థులు విద్యలను అభ్యసించేవారు.

అగస్త్యుడు స్వయంగా 74 సంస్కృత గ్రంథాలు రచించాడు. అతని కొడుకు నరసింహరుషి 'సిద్దోద్వాహము' అనే సంస్కృత లఘు కావ్యాన్ని ఓరుగల్లు గుట్టపై, శిలలపై లిఖింపచేశాడు. 1968లో ఇది పుస్తకంగా వచ్చింది. అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు గొప్ప పండితుడు. విద్యానాథుడు అనే మరో పండితుడు 'ప్రతాపరుద్ర యశోభూషణ' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో ఉదాహరణలుగా ప్రతాపరుద్రుని శౌర్యపరాక్రమాలను వర్ణించే పద్యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు. రెండో ప్రతాపరుద్రుడు కూడా కవి. అతడు రుద్రదేవుడు అనే పేరుతో 'యయాతి చరిత్ర' అనే సంస్కృత నాటకాన్ని రచించాడు. ఇది ప్రసిద్ధ నాటకం. తెలుగులో భాస్కర కవి రచించిన రామాయణంలో కొన్ని భాగాలు రుద్రదేవుడు రచించాడు. ప్రతాపరుద్రుడే రుద్రదేవుడనే పేరుతో రచించాడని అంటారు. ఓరుగల్లుకు చెందిన గంగాదేవి బుక్కరాయల కుమారుడు కంపరాయలను వివాహం చేసుకొని అతడు మధురానగరాన్ని జయించిన ఇతివృత్తాన్ని తీసుకొని 'మధురా విజయం' అనే కావ్యాన్ని రచించింది. ఆమె అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు తనకు విద్యాగురువని పేర్కొన్నది. సంస్కృతంలో మహాకావ్యాన్ని రచించిన మొట్టమొదటి కవయిత్రి గంగాదేవి. ఈ కావ్యం క్రీ.శ. 1371-74 మధ్య (మధురా) విజయం రాయబడింది. ఆ తర్వాత రఘునాథ రాయల ఆస్థానంలో కవయిత్రులు సంస్కృత కావ్యాలు రాశారు.

మొత్తం సంస్కృత సాహిత్యంలోనే కావ్యరచన చేసిన మొట్టమొదటి కవయిత్రి ఓరుగల్లు వాసియైన గంగాదేవియే. గణపతిదేవుడి దగ్గర గురువుగా ఉన్న శివదేవయ్య 'పురుషార్థసారము', 'నీతిసారము', 'శివదేవధీమణి' అనే సంస్కృత గ్రంథాలను రచించాడు. తిక్కన సోమయాజి గణపతిదేవుడి ఆస్థానానికి వచ్చినప్పుడు శివదేవయ్యను చూసి.. 'ఈతడీశ్వరుడు గాని మనుజమాత్రుడు గాదు' అని ప్రస్తుతించాడు.

ఈ విధంగా ఎంతో సంస్కృత సాహిత్యం కాకతీయుల కాలంలో సృష్టించబడింది. స్వయంగా రాజులే సంస్కృత గ్రంథాలు రచించారు. ఈ విధంగా మీద కవయిత్రి రచించిన మహాకావ్యం రావడము, అనేకమంది సంస్కృత పండితులు కావ్యాలు, శాస్త్రగ్రంథాలు రచించటం తెలంగాణ గడ్డకే గర్వకారణం.

మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సీతంరాజు సుధాకర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి. ఈ కార్యక్రమంలో వాసుపల్లి మసేనమ్మ, సత్య తదితరులు పాల్గొన్నారు.



విశాఖ జిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన కొండా రమాదేవి కి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి & గ్రేటర్ విశాఖ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, వాసుపల్లి మసేనమ్మ, సత్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొరకు స్థల పరిశీలన చేయండి

*- జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి*



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి 5వ జోన్ 50వ వార్డు పరిధిలోని మాధవధార, మురళీ నగర్ తదితర ప్రాంతాలలో జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన, వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ సంయుక్తంగా మాట్లాడుతూ వార్డులో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదని స్థానిక కార్పొరేటర్ తెలపగా ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంను పరిశీలించాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. బిర్లా జంక్షన్ నుండి మాధవధార రోడ్డులో భారీ వాహనాల రాక పోకలకు ఇబ్బంది అగుచున్న దృష్ట్యా రోడ్డును వెడల్పు చేయాలని స్థానిక కార్పొరేటర్ కోరారు. వార్డులో చాలా చోట్ల భూగర్భ డ్రైనేజీకి కనక్షన్ అనుసంధానం చేయలేదని వెంటనే అనుసంధానం చేయాలని, 24x7 మంచినీటి కొరకు తీసిన గొయ్యులను పూడ్చాలని అధికారులను ఆదేశించారు. సాయిరాం నగర్ లో నూతనంగా రోడ్లు, కాలువలను నిర్మించాలని, మామిడి తోటలో ఎయిర్ టెల్ వారు తీసిన గోయ్యలను పూడ్చలేదని, అదే ప్రాంతంలో నూతన రోడ్లు, కాలువలు నిర్మించాలని కార్పొరేటర్, స్థానిక ప్రజలు తెలుపగా మేయర్, కమిషనర్ సానుకూలంగా స్పందించి, మాష్టర్ ప్లాన్ ప్రకారం పరిశీలించాలని ఇంజనీర్ అధికారులను ఆదేశించారు. వార్డు లో ఉన్న అన్ని సమస్యలు వార్డు అభివృద్ధి పథకంలో ఉన్నాయని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. 293 నంబర్ వార్డు సచివాలయం 2 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, ప్రజలు ఉన్న చోటుకే సచివాలయాలని మార్చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, ఐదవ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజినీర్లు వేణుగోపాల్, రాయల్ బాబు, కార్యనిర్వాహక ఇంజనీర్(వర్క్స్) శ్రీనివాస్, కార్యనిర్వాహక ఇంజనీర్(వాటర్ సప్లై) పి. శ్రీనివాస రావు, ఎ.సి.పి. మధుకుమార్, ఎఎంఒహెచ్ డా. రాజేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కళ్ళ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



ములగాడ : ఇంద్రియాలన్నింటి లోకి కళ్ళు అత్యంత ప్రముఖ మైనవని, వాటిని ప్రతి ఒక్కరు జగ్రత్త గా పరిరక్షించు కోవాలని ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటి విశాఖపట్నం క్యాంపస్ డైరక్టర్ ఆచార్య ఇంజేటి నిరంజన్ కుమార్ అన్నారు . స్థానిక వంగలి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటి ఆద్వర్యం లో కిమ్స్ ఐకాన్ వారి సౌజన్యంతో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో ఆచార్య నిరంజన్ కుమార్ మాట్లాడుతూ - "ఆజాదీ కా అమృత మహోత్సవ " కార్యక్రమాలలో భాగంగా ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం లో వంగలి గ్రామ సర్పంచ్ ఆకుల పేమ , గ్రామ కార్యదర్శి కుమారి ఆర్. లతా కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె ఏ హెచ్ ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ గొర్లె అప్పల నాయుడు , మాజీ సర్పంచ్ వి. సోమనాయుడు, స్థానిక నాయకులు ఆకుల గణేష్ , కె. అమ్మతల్లి నాయుడు, పొట్నూరి అప్పారావు, గవర రాజు, గవర శ్రీను టెంట్ షాపు యజమని, సంఘ సేవలువి.వి. రమణ ఇ.ఎం. యు ప్రతి నిధులు వి.వి.శివ కుమార్, డాక్టర్ పద్మశ్రీ , డా. శిరీష, ఎం. శివకుమర్, డా. బి.వి. రామలింగేశ్వర రావు ప్రభృతులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో సేవలందించిన డాక్టర్ రాజు, టెక్నిషియన్స్ మాట్లాడుతూ - ఈ శిబిరం లో 250మంది తమ నేత్రాలను ఉచితంగా పరీక్ష చేయించుకున్నారని, అందులో 80 మందికి ఆపరేషన్ అవసరమని , వారికి వచ్చే మంగళవారం నుండి బ్యాచ్ ల వారిగా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతందని అన్నారు .

ఈ సందర్భంగా డాక్టర్ రాజును, స్థానిక నాయకులను డైరక్టర్ నిరంజన్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిని ఇ.పి. ఎస్. భాగ్యలక్ష్మి, ప్రముఖ సంఘ సేవకులు ములకలపల్లి ప్రకాష్, పవన్ శ్రీనివాస్, సెయింట్ ఆన్స్ కళాశాల లెక్చరల్ వై. అనసూయ, దేవి, ఇ.ఎం.యు వార్డెన్ భాస్కర్ సంధాన కర్తలుగా వ్యవహరించారు.



## వ్యాజ్యాలపై నిర్ణయాధికారం న్యాయ వ్యవస్థదే...

న్యూఢిల్లీ : ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై నిర్ణయాధికారం న్యాయ వ్యవస్థదేనని న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజుజు రాజ్యసభలో స్పష్టం చేశారు. అప్రాధాన్యమైన అంశాలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా దాఖలు అవుతున్న ప్రజా ప్రయోజన వ్యాజ్యాల వలన విధానపరమైన నిర్ణయాలు, అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతున్నందున వీటని అరికట్టేందుకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఏవైనా నిరుష్టమైన చర్యలు తీసుకోబోతున్నదా అని వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ పాలనాపరమైన చర్యలకు వ్యతిరేకంగా ఏ పౌరుడైనా న్యాయపరమైన పరిష్కరాన్ని పొందే హక్కును రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. కాబట్టి ఫలానా పాలనాపరమైన చర్యకు వ్యతిరేకంగా కేసు పెట్టాలా వద్దా అన్న స్వేచ్ఛ పౌరుడికి ఉంటుంది. ఈ హక్కును వినియోగించుకుని దాఖలు చేసే ప్రజా ప్రయోజన వ్యాజ్యం చట్ట పరిధిలో ఉన్నదో లేదో నిర్ణయించే సంపూర్ణ అధికారం న్యాయ వ్యవస్థకు మాత్రమే ఉందని మంత్రి వివరించారు.

# కోవిడ్ థర్డ్ వేవ్ రాకుండా కట్టుదిట్టమైన చర్యలు

**- ఈ విషయంలో జిల్లా ప్రజలందరూ బాధ్యతతో కోవిడ్ నిబంధనలు పాటించాలి**

**- జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్**



విశాఖపట్నం : జిల్లాలో ప్రజలందరు తప్పని సరిగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ కోవిడ్ ను పూర్తిగా దూరం చేయడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ విజ్ఞప్తి చేసారు. జిల్లాలో కోవిడ్ అదుపులో ఉందని, ప్రస్తుతం 3 నుండి 4 శాతం పాజిటివిటీ కొనసాగుతోందని దీనిని 'జీరో' కు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోవిడ్ 3వ వేవ్ రాకుండగా తీసుకోవలసిన చర్యలు జాగ్రత్తలపై కమిషనర్ ఆఫ్ పోలీసు, జి.వి.ఎం.సి కమిషనరు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో కర్ఫ్యూను జూలై 30 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుందన్నారు. జి.వి.ఎం.సి మరియు గ్రామీణంలో కూడా అధికంగా కోవిడ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో కోవిడ్ కు సంబంధించి పరిస్థితిని ఎప్పటి కపుడు గమనిస్తూనే 3వ వేవ్ రాకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వాలంటీర్స్, హోర్డింగ్స్, ఎఫ్ ఎం రేడియో, మీడియా తదితర అన్ని మాధ్యమాల ద్వారా ఉదృతంగా ప్రచారం నిర్వహించి, అవగాహనా కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 45 సంవత్సరములు దాటిన వారికి 72శాతం మొదటి డోస్ వేసిన వారికి 2వ డోస్ వేయడం జరుగుతోందన్నారు. గర్భిణీలు, లాక్టేటింగ్ తల్లులకు 38-40 శాతం వాక్సినేషన్ జరిగిందని శత శాతం వాక్సినేషన్ కు కృషి చేస్తున్నామన్నారు. టీచర్లను ప్రభుత్వం ముఖ్యమైన కేటగిరీ క్రింద గుర్తించిందన్నారు. కోవిడ్ నేపధ్యంలో కర్ఫ్యూ అమలు, కోవిడ్ అప్రోప్రియేట్ బిహేవియర్ పై సమీక్ష జరిగిందని , ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలు, వ్యాపార వాణిజ్య వర్గాలు తప్పని సరిగా కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు పాటించని వ్యక్తులకు 100/- లు ఫైన్ వేయడం జరుగుతుందని, వాణిజ్య సముదాయాలు, షాప్స్ మొదలగు వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించనిచో రూ .10వేల నుండి, 25 వేలు వరకు ఫైన్ వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో సూపర్ స్ప్రెడర్ ప్రాంతాలుగా పరిగణించే బీచ్, పిష్ మార్కెట్, కూరగాయల మార్కెట్ల వద్ద పోలీసు, జి.వి.ఎం .సి అధికారులు కోవిడ్ నిబందనలు అమలును పరిశీలించడం, అమలు చేయడం జరుగుతుందన్నారు. ఫైన్స్ వేయడం ఉద్దేశ్యం కాదని , పాజిటివిటి రేటు తగ్గిస్తూ, 3వ వేవ్ రాకుండ తీసుకునే చర్యలు అని తెలిపారు. ప్రజలు 3వ వేవ్ విషయంపై ఆందోళన చెందనవసరం లేదన్నారు. 3వ వేవ్ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేట్ ఆసుపత్రులలో ఆక్సిజన్ బెడ్స్, ఐ సి యు బెడ్స్ పెంచడానికి, ఆక్సిజన్ అందుబాటులోఉంచడానికి ప్రణాళిక బద్దంగా తగు చర్యలు చేపడుతున్నామన్నారు.

పోలీసు కమీషనర్ మనీష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాస్క్ దరించాలని, సోషల్ డిస్టెన్స్ పాటించాలన్నారు. కర్ఫ్యూ రాత్రి10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు అమలు లో ఉంటుందన్నారు. 2వ వేవ్ నుండి బైట పడే సరికి నిబందనలు పాటించకపోవడం జరుగుతుందని, ఇది సరికాదన్నారు. కమర్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్లు, మాల్స్ లో కోవిడ్ నిబంధనల అమలును బాధ్యతగా గుర్తించి అమలు చేయాలన్నారు. వాటిని తనిఖీలు గాలించడం జరుగుతుందని, పాటించని వాటికి ఫైన్స్ వేయడం, అవసరమైతే మూసివేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జి.వి.ఎం .సి కమిషనర్ డా. జి.సృజన, ఎస్ పి బి.కృష్ణారావు, ఎ ఎం సి ప్రిన్సిపాల్ డా.సుధాకర్ పాల్గొన్నారు.

PLOTS FOR SALE
CONTACT FOR VUDA APPROVAL PLOTS
Visakhapatnam to 40km - with Gated - Community
U.V.RAMANA
9885788083

# కోవిడ్ మూడవ దశ పై అప్రమత్తంగా ఉండండి

- సాధారణ ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తూనే
- కోవిడ్ టెస్టులు పెంచుతూ, వ్యాక్సినేషన్ ప్రక్రియ మరింత వేగవంతం చేయండి.
- గవరవరం సిహెచ్‌సి సందర్శనలో సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా క్షయ నివారణాధికారిణి - డాక్టర్ వసుంధర


గవరవరం పి హెచ్ సి వైద్యులకు సూచనలు అందిస్తున్న జిల్లా క్షయ నివారణ అధికారిని డాక్టర్ వసుంధర

చోడవరం : మండలంలోని గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా క్షయ నివారణ అధికారి ని డాక్టర్ వసుంధర గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్య అధికారిణీ డాక్టర్ దమయంతి, డాక్టర్ ప్రదీప్, వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి మూడవ దశ కు చేరుకున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సాధారణ ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతూ నే, కోవిడ్ పరీక్షలు పెంచుతూ, వ్యాక్సినేషన్ పక్రియ మరింత వేగవంతం చేయాలన్నారు. ఫ్రంట్ లైన్ వర్కర్లు, హెల్త్ కేర్ వర్కర్లకు కోవిడ్ వ్యాక్సిన్ రెండు విడత వేయాలని, అలాగే గర్భిణీ స్త్రీలు, లోపు గల చంటిబిడ్డ తల్లులకు, ఉపాధ్యాయులకు మొదటి విడత వ్యాక్సినేషన్ వేయాలన్నారు. పిహెచ్‌సి పరిధిలో గల గ్రామాలలో ఎక్కువ కేసులు ఉన్న గ్రామాలు గుర్తించి టెస్టుల సంఖ్య మరింత పెంచాలని, శాంపిల్స్ విఆర్‌డిఎల్ లాబరేటరీ కి 24 గంటల లోపు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల సంఘం కార్యదర్శిగా వెన్నల సన్యాశిరావు



పరవాడ : ఎల్ ఐసి ఎజంట్ల్ సంఘం కార్యదర్శిగా పరవాడ మండలము వెన్నలపాలెం గ్రామానికి చెందిన వెన్నల సన్యాశిరావు ఎన్నికైన్నారు. అనకాపల్లి ఎల్ఐసి కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న ఏజెంట్ల్ స్ధానిక కొణతాల సుబ్రమణ్య కళ్యాణ మండపంలో బుధ వారము సమావేశము ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశములో నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. ఈ కార్యవర్గంలో నూతన అధ్యక్షునిగా పెంటకోట సైదు నాయుడు, కార్యదర్శిగా వెన్నల సన్యాశి రావు, కొశాధికారిగా కరణం మాణిక్యాలరావును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి వెన్నల సన్యాశిరావు మాట్లడుతూ ఎల్ ఐసి ఎజెంట్ల్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాను అని తెలిపారు.

# ఎస్‌ఓఎలో పిల్లల భద్రత మరియు రక్షణ గురించి శిక్షణా కార్యక్రమం

ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాదికారి కె.ఏ.బాలమణి



భీమునిపట్నం : స్థానిక ఎస్ ఓ ఎస్ విలేజ్ కుటుంబ బలోపేత కార్యక్రమం లో బాగంగా పిల్లల భద్రత మరియు రక్షణ. గురించి ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం కికు మండల విద్యాశాఖాదికారి కె ఏ బాలమణి ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడుతూ పిల్లలను పెంచడం అనేది ఒక కళా నైపుణ్యం అని బాల్యంలో నేర్చుకున్న అలవాట్లు, క్రమశిక్షణ ,పెద్దయిన తరువాత ప్రభావితం చేస్తాయని కావున సంరక్షులు పిల్లలను మంచి పౌరులుగా తీర్చి దిద్దాలని పిల్లలకు మానసిక ధైర్యం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఎస్ ఓ ఎస్ ట్యాబ్ లను ఆన్లైన్ క్లాస్ లలో సక్రమంగా వినియోగించు కోవాలని కోరారు. ఎనిమిది నుండి ఇంటర్ వరకు చదువు చున్న సుమారు తొమ్మిది మంది విద్యార్థులకి ట్యాబ్ లు అందజేశారు.ఎస్ ఓ ఎస్ డైరెక్ట్ ర్ కె రవీంద్ర మాట్లాడుతూ అందరూ మంచి ఫలితాలను చూపించాలని ప్రస్తుతం వర్చువల్ క్లాసు లు జరుగుతున్నందున ట్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం ఇన్ ఛార్జ్ కె దుర్గ రాజ్ కోఆర్డినేటర్ వి సత్య నారాయణ ,కేర్ టేకర్స్ పాల్గొన్నారు.

# కాయల వెంకటరెడ్డిని సత్కరించిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : ఆంధ్రప్రదేశ్ మారి టైమ్ బోర్డు చైర్మన్ గా నియ మితులైన కాయల వెంకటరెడ్డి ని విశాఖ ఉత్తర నియోజక వర్గ పార్టీ కార్యా లయంలో నెడ్ క్యాప్ చైర్మన్ మరియు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాయలు వెంకట రెడ్డి కి శాలువాతో సత్క రించి, పుష్ప గుచ్చం అందజేసి అభినం దనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం పరిది కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు నమోదు

అచ్యుతాపురం : మండలంలో దుప్పితూరు గ్రామానికి చెందిన యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. దుప్పితూరు గ్రామం , డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ప్రగడ శ్రావణి (20) బుధవారం ఉదయం నుండి కనుబడుటలేదని తండ్రి ప్రగడ గణేష్ పోలీసు స్టేషన్ లో గురువారం పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు.

## క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్య క్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం

భీమునిపట్నం : జీ వి ఎం సి భీమిలి జోన్ 3వ వార్డు గొల్లలపాలెం లో గురువారం జోనల్ కమీషనర్ ఎస్ వెంకట రమణ ఆధ్వర్యంలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్య క్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలంతా తప్పని సరిగా చెత్తను తడి పొడి వేరు చేసి ఇవ్వాల్సిన అవశ్యకతను ఇంటి వద్ద నే సేంద్రీయ ఎరువు తయారీ విధానం ను అలాగే ప్రభుత్వం నూతనంగా పారి శుద్య నిర్వహణ కోసం చేపెట్టే కొత్త పద్ధతులను వినియోగ రుసుము చెల్లించ వలసిన ఆవశ్యకతను వివరించారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాలసిన జాగ్రత్త లు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు, మలేరియా ఇన్స్పెక్టర్ కార్య దర్శులు ఇతర పారిశుద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బకాయిలు వెంటనే విడుదల చేయాలి

తెలుగుదేశం పార్టీ డిమాండ్



పాడేరు : ముంచంగిపుట్టు మండలము, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలుగు దేశం పార్టీ డిమాండ్ చేసింది. ఇటివల రద్దుచేసిన తెల్ల రేషన్ కార్డులు పునరుద్ధరణ చేయాలి గతంలో ఇచ్చిన ఇందిరమ్మ. ఎన్టీఆర్. ఇల్లు బకాయి బిల్లులు చెల్లించాలి. గత ప్రభుత్వాం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేయాలి. లెటరైట్ ముసుగులో బాక్సైట్ తవ్వకాలుఆపాలి. జిఓ నెంబర్.3 ను అమలు చేయాలి గిరిజన ఆదివాసీ నిరుద్యోగ బిడ్డలకు ఉపాధి కల్పించాలి ముంచంగిపుట్టు మండల కేంద్రములో గల సి. హెచ్. సి. లో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలి. మారుమూల గ్రామాల్లోని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.

నాలుగు రోడ్ల కూడలి వద్దా ధర్నా చేశారు అనంతరం మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో వారికి వినతి పత్రం అందించారు. ఈ కార్య క్రమంలో అరకు తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ ఆర్గనైజేషన్. సెక్రెటరీ పాంగి శాస్త్రి బాబు. తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో.బలరాం. వనభసింగి సర్పంచ్. లక్ష్మణ్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు. పార్టీ నాయకులు బాబుజీ. గంగాధరం. లైకోన్. రామ స్వామి. మత్స్య రాజు సితారాం తదితరులు ఆందోళనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ నెల 26వ తేదీన సత్యదేవుని హుండీలు లెక్కింపు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవ స్థానంలో...

శ్రీ స్వామివారి దేవ స్థానం హుండీలను దేవస్థానం సిబ్బంది తో మాస్కులు, గ్లౌజులు, శానిటైజర్స్ ను వినియో గించి బౌదిక దూరం పాటిం చుచూ ది.26-07-2021వ తేదీన ఉద యం గం.7-30 ని.లకు తెరచు టకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వ నిర్వహ ణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు,గ్రామస్థులకు తెలియ జేయడమైనది.

## గిరిజన సమస్యలపై ప్రస్తావించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ


ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు : గురువారం విజయవాడలో ఐటిడిఎ పిఒలు, డిప్యూటీ సీఎం పుష్ప-శ్రీవాణి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీలు నిర్వ హించిన సమావేశంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ గిరిజనుల సమస్యలపై ప్రస్తావించారు. ముఖ్యంగా రాష్ట్రంలో గిరిజన సమస్యలతో పాటు ప్రధానంగా 3, 1/70 చట్టం, పీసా, ఆదివాసీ దినోత్సవ వేడుకలు, ఐదవ షెడ్యూల్ ప్రాంతం యొక్క రిజర్వు, 5వ షెడ్యూల్ ప్రాంతా నికి గ్రామాలను చేర్చ డం తదితర సమస్యలపై ఆమె ప్రస్తావించారు.

# పేద కాపు, బలిజ, ఒంటరి, తెలగా మహిళలకు వరం కాపు నేస్తం

- వైయస్సార్ కాపు నేస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో....

ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ




చోడవరం : పెద్దకాపు, బలిజ, ఒంటరి , తెలగా మహిళలకు వైయస్సార్ కాపు నేస్తం కార్యక్రమం ఒక వరమని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం సాయంత్రం నిర్వహించిన వైయస్సార్ కాపు నేస్తం రెండవ విడత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాపులకు మేలు చేస్తున్నారన్నారు.45 ఏళ్ల నుండి60 ఏళ్ళు లోపు వయస్సు గల మహిళలకు ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని, తద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధ్యం చేయాలనే ఉద్దేశంతో వైయస్సార్ కాపు నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టారని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో శ్యాంసుందర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం లింగంపేట గ్రామంలో పలు సమస్యల పరిష్కారానికై తెలుగుదేశం నాయకులు పంచాయతీ సెక్రెటరీ శ్యామకుమారికి గురువారం వినతి పత్రం అందజేశారు.

చాలా కాలంగా గ్రామంలో మరమత్తులకు లోనైన మంచినీటి బోర్లు, కుళాయిలును రిపేర్ చేయమని కోరారు. గత రెండు వారాల నుండి పడుతున్న వర్షాలు కారణంగా గ్రామంలో దూమలు బెడద ఎక్కువ అవ్వడంతో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందుగా దోమల నివారణకు గ్రామంలో చర్యలు చేపట్టాలన్నారు. దీంతో సెక్రటరీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ సానుకూలంగా స్పందించారని లింగం పేట తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ మరిశా వెంకట రమణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు మరిశా దేముడు, గొంతిన తాతాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు న్యాయం చేయమని కేంద్ర ఉక్కు మంత్రి రామచంద్ర ప్రతాప్ సింగ్‌కి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్‌లు వినతిపత్రం అందజేత

విశాఖపట్నం : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాదవ్‌ల ఆధ్వర్యంలో గురువారం కేంద్ర ఉక్కు మంత్రి రామచంద్ర ప్రతాప్ సింగ్‌ని గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణం రెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో డిల్లీ ఉద్యోగ భవన్ కేంద్ర మంత్రి కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేసి నిర్వాసితులకు న్యాయం చేయమని కొరటం జరిగింది. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నిర్వాసితులను మానవతా దృక్పథంతో వారికి శాశ్వత పరిష్కారం చూపించి అన్ని విధాల ఆదుకొంటూ న్యాయం చేయాలని చెప్పారు.

ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ 32మంది ప్రాణ త్యాగాలతో సాదించుకున్న ఉక్కు కర్మాగారాన్ని ఎన్ఎండిసి లేదా ఎస్ఏఐఎల్‌లో విలీనం చేసి కేంద్ర ప్రభుత్వ ఆదీనంలోనే కొనసాగే విదంగా చూసి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారని, సెంటిమెంట్ తో కూడుకున్న విషయం ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్య క్రమంలో ఉక్కు నిర్వాసితుల సంఘం అద్యక్షులు పితాన భాస్కర రావు, సెక్రటరీ ఉమ్మడి అప్పారావు, నిర్వాసితు కాంట్రాక్టర్ లేబరు సంఘం అద్యక్షులు గల్లా రామకృష్ణ,ఉపాధ్యక్షురాలు ధన లక్ష్మీ, నాయకులు గొంతిన.నరసింగరావు, అండిబోయిన శ్రీనివాసరావు మరియు గాజువాక బీజేపీ నాయకులు బొండా యల్లాజీ రావు,వెన్నా శ్రీరాంమూర్తి, కిలాన.ముసలయ్య,పుష్ప లత తదితరులు పాల్గొన్నారు.

# దళిత, ఆదివాసీ రైతులకు మొక్కలు పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం జోగుంపేట గ్రామంలో గల దళిత, ఆదివాసీ రైతులకు పోడు భూములు అభివృద్ధి తోడ్పాటు అందించే విధంగా నాసా సంస్థ ద్వారా 15 మంది రైతులకు సుమారు 10 ఎకరాల్లో జీడిమామిడి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాసా సామాజిక కార్యకర్త రాణి, దళిత ప్రగతి ఐక్యసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుపరాల నర్సింగరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఏనుకూరి పాపారావు, దళితులు పాల్గొన్నారు.

# అఖిల భారత బీసీ సమైక్య జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



గాజువాక : అఖిలభారత బీసీ సమైక్య జాతీయ అధ్యక్షులు సత్యవాడ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మూడడ్ల గురు నాయుడు ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లాలో జిల్లా కార్యవర్గం మండల కార్యవర్గం కమిటీలను గురువారం ఏర్పాటు చేశారు. అఖిలభారత బీసీ సమైక్య బడుగు బలహీన వర్గాల పోరాట వేదికగా అన్ని బీసీ కులాలను ఇందులో కలుపుకొని వెళ్లడమే ఏ బి బి ఎస్ ముఖ్య ఉద్దేశం అని ఏబిబిఎస్ ప్రతినిధులు తెలిపారు. మూడడ్ల గురు నాయుడు విశాఖపట్నం జిల్లా ఏ.బి.బి.ఎస్. ప్రెసిడెంట్ గా ఉంగరాల శ్రీను ఉత్తరాంధ్ర ఇంచార్జ్ గా,బబ్బాది పకీర్ నాయుడు స్టేట్ జనరల్ సెక్రటరీగా శెట్టి దామోదర్ నాయుడు విశాఖ జిల్లా జనరల్ సెక్రటరీ గా ,కొలా నరేష్ యాదవ్ విశాఖ జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా,మజ్జి వినోద్ కుమార్ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ గా,మజ్జి సంతోష్ కుమార్ విశాఖ జిల్లా జనరల్ సెక్రెటరీ గా,జాగరపు శ్రీనివాస రావు విశాఖ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, బెవర సునీల్ కుమార్ విశాఖ జిల్లా జాయింట్ సెక్రెటరీగా, వండాన ధనుంజయ నాయుడు గాజువాక యూత్ ప్రెసిడెంట్ గా, సంఘం రెడ్డి అమరావతి విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నిమ్మల లక్ష్మి విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా, మాచి వరపు లక్ష్మీ విశాఖ జిల్లా మహిళ జనరల్ సెక్రటరీగా, మజ్జి శ్యామల విశాఖ జిల్లా మహిళ సెక్రటరీ గా నియమితులైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నర్సాపురంలో ఘనంగా దుర్గాలమ్మ వారి పండుగ



దుర్గాలమ్మ వారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

చోడవరం : మండలంలోని నర్సాపురం గ్రామంలో దుర్గాలమ్మ పండుగ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా భక్తులందరూ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. పసుపు, కుంకుమలు, చీర , సారెలు సమర్పించి, ధూప, దీప నైవేద్యాలతో అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# 18వవార్డు ఇంఛార్జి ధనలక్ష్మి శంకర్ వివాహ వార్షికోత్సవం



విశాఖ సిటీ : విశాఖ తూర్పు నియోజక కార్యాలయంలో 18వవార్డు ఇంఛార్జి ధనలక్ష్మి శంకర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా...

విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త విఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయ నిర్మల వెంకట రావు చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. స్థానిక కార్యకర్తలు, నాయకులకు సన్మానం చేసి ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల పరిశీలన



పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న రెక్టార్ ఆచార్య కె.సమత

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పీజీ సెమిష్టర్ పరీక్ష కేంద్రాలను రెక్టార్ ఆచార్య కె.సమత పరిశీలించారు. గురువారం సైన్స్ కళాశాల పరిధిలోని రసాయన శాస్త్ర విభాగంలో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## రేపు శాకాంబరి అలంకరణలో

# రత్నగిరి అమ్మవార్లు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానం లో శ్రీ ప్లవనామ సంవత్సరం ఆషాఢ పూర్ణిమ శనివారం అనగా శ్రీ స్వామి వారి దేవస్థానం ఉపాల యములు అనగా కొండపైన శ్రీ వన దుర్గమ్మ వారి ఆలయము, కొండ దిగువన కనకదుర్గమ్మ అమ్మవారు మరియు శ్రీ నేరేళ్ళమ్మ అమ్మవార్ల ఆలయ ములకు శాకాంబరి అలంకరణలు చేయబడును.

అలాగే కొండపైన శ్రీ వన దుర్గమ్మ అమ్మవారు, కొండ దిగువన కనక దుర్గమ్మ అమ్మవారు,శ్రీ నేరేళ్ళమ్మ వారి ఆలయ ముల నందు శాంకాంబరి ఉత్సవ ములు కోవిడ్ నిబంధన లతో వైభవ ముగా నిర్వహించ బడునని దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి.త్రినాధరావు తెలిపారు.

# రెండేళ్ల పరిపాలన లోనే 4 లక్షల ఉద్యోగాలు

*- ఈ ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుంది*

*- రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ*



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసిపీ అధికారం లో వచ్చాక రెండేళ్ల కాలంలోనే నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని వాటితో పాటు మరో మూడు లక్షల వాలంటీర్లు నియమించిన ఘనత కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని ఇది ఒక చారిత్రాత్మకమైనటువంటి పరిపాలన కొండా రాజీవ్ గాంధీ కొనియాడారు. ఈ రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చారు అందులో లక్షా ఇరవై వేల పైచిలుకు గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా కల్పించినవైతే గాని అలానే ఏపీఎస్ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం ద్వారా 52వేల ఆర్టీసీ ఉద్యోగులు ను ప్రభుత్వ ఉద్యోగులను చెయ్యడం అలానే ప్రభుత్వ పాఠశాల విద్యలో ఐదు వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం అలానే ఇతర అన్ని ప్రభుత్వ శాఖల్లో ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలు అన్నీ కలిపితే రెండు లక్షల పైచిలుకు ఉంటాయని అని స్పష్టంగా తెలియజేశారు. ఇక కాంట్రాక్ట్ పద్ధతిలో దాదాపు 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని అలానే అవుట్సోర్సింగ్ ద్వారా దాదాపు ఒక లక్షా 60వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని ఇందులో 95 వేల మందికి ఆప్కోస్ ద్వారా ఉద్యోగాలు ఇచ్చామని అలానే కరోన వేళ 27 వేల మంది మెడికల్ సిబ్బందికీ ఉద్యోగ అవకాశాలు కల్పించామని ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు నాలుగు లక్షల పైచిలుకు ఉద్యోగాలు వచ్చిన రెండేళ్ల కాలంలోనే జగన్మోహన్ రెడ్డి యువతకి కల్పించారని ఇక ఇవి కాకుండా సేవా తత్వం సేవా భావం కలిగినటువంటి యువతీ యువకులకు వాలంటీర్లుగా దాదాపు మూడు లక్షల మందికి అవకాశం కల్పించామని అని చెప్పుకొచ్చారు. ఇలా చెప్పుకుంటూపోతే దాదాపు రెండు నెలల్లో ఆరు లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినటువంటి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. ఇటువంటి ఒక చారిత్రాత్మకమైన ప్రభుత్వంపై వంక లేనమ్మ డొంక పట్టుకుని ఏడ్చినట్టు చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు లోకేష్ చంద్రబాబు దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్ అంతా కలిసి కూడబలుక్కుని ప్రభుత్వం మీద బురద జల్లడం అనే ఒక లక్ష్యంతో లేనిపోని దుష్ప్రచారాలు చేస్తూ యువతను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. అన్నారు. టీడీపీ హయాంలో కేవలం తొమ్మిది వేల ఉద్యోగాలు ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలు దండగ. సోమరితనం అంటూ హేళన చేసిన చంద్రబాబు ఈరోజు ఏం ముఖం పెట్టుకొని ప్రభుత్వ ఉద్యోగుల గురించి మాట్లాడుతున్నాడు అని ప్రశ్నించారు. శవాలు మీద పేలాలు ఏరుకునే చందంగా చంద్రబాబు విమర్శలు ఉన్నాయని ఏద్దేవ చేశారు. చంద్ర బాబు జెండా యే పవన్ కళ్యాణ్ ఎజెండా అంటూ పవన్ కళ్యాణ్ చేసిన రాజకీయ విమర్శలను ఖండించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై పవన్ కళ్యాణ్ మౌనం దారుణం. ఒక పక్క లక్షల మంది జీవితాలతో ముడిపడిన అటువంటి స్టీల్ప్లాంట్ అంశంపై చిత్తశుద్ధి ఉంటే పవన్ కళ్యాణ్ వెంటనే స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ వద్దకు రావాలని దీక్షా శిబిరం వద్ద కూర్చుని మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు అప్పుడు గానీ పవన్ కళ్యాణ్ కి ఉద్యోగస్తుల పైన యువత గురించి మాట్లాడే నైతిక హక్కు రాదని విమర్శించారు. సిఐఐ సదస్సు లు పెట్టి 20 లక్షల ఉద్యోగాలు 4 లక్షల కోట్ల పెట్టుబడులు అని చంద్రబాబు చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని దద్దమ్మ చంద్రబాబుని ప్రశ్నించలేని పవన్ కళ్యాణ్ ఒక నేతకాని నాయకుడని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి అని చెప్పి యువతీ యువకులు మోసం చేసినాడు మౌనం వహించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎవరు మెప్పుకోసం మాట్లాడుతున్నావు అని ప్రశ్నిం చారు. చంద్ర బాబు హయాంలో ఉద్యోగం వచ్చింది ఏకైక వ్యక్తి కి వాళ్ళ కొడుకు నారా లోకేష్ కి మాత్రమే నని దొడ్డిదారిలో ఎమ్మెల్సీ మంత్రి అయిన ఒక సాధారణ ఎమ్మెల్యే చేతిలో ఓడిపోయినటువంటి దద్దమ్మ మా ప్రభుత్వం విమర్శిస్తుంటే చాలా హాస్యాస్పదంగా ఉంది. యువతీ యువకులు నిరుద్యోగులు ఎవరు కూడా ఈ ప్రతిపక్షాల ట్రాప్ల లో పడవద్దని వస్తావా రూపాల తెలుసుకోవాలని భవిష్యత్తు కాలంలో నిరుద్యోగ యువతకు కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి మాత్రమే అండగా నిలబడ తారని కొండా రాజీవ్ గాంధీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జీవీఎంసీ కార్పొరేటర్లు రేయ్యి వెంకటరమణ, మహమ్మద్ సాదిక్, విల్లూరి భాస్కరరావు, కందుల నాగరాజు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ యువశ్రీ, యువజన విభా గం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోసఫ్ చిన్ని, పెందుర్తి నియోజకవర్గం యువజన అధ్యక్షుడు వినోద్, పార్టీ నాయులు కుమార్, లక్ష్మి , శ్రీ హరి తదితరాలు పాల్గొన్నారు.

# అభిమానులకు అండగా ఉంటా

## - భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు ను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అడుగడుగునా అభిమానంతో వెల్లువెత్తారు. గత కొన్ని రోజుల నుంచి కోవిడ్ ఐసోలేషన్ లో ఉండటం వలన భీమిలి నియోజకవర్గ ఇంచార్జీ భాద్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటి సారి ఆనందపురం తన స్వగ్రాహానికి వచ్చారు, ఈ సందర్భంగా నియోజకవర్గంలో గల పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తలు, ఆయన అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు 24/7 అందుబాటులో ఉంటూ, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేస్తూ...

అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని, పార్టీకి పూర్వ వైభవం తీసుకొని వచ్చి 2024 ఎలక్షన్స్ లో నియోజకవర్గన్ని జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తానని హామీ ఇచ్చారు. అభినందనలు తెలిపిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కోరాడ రాజబాబు ధన్యవాదాలు తెలిపారు. అభినందనలు తెలియజేసిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, 98వ వార్డ్ కార్పొరేటర్ పి.వి.నర సింహం, 3వ వార్డ్ కార్పొరేటర్ గంటా అప్పల కొండ, 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత, 7వ వార్డ్ కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ, జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వనరాశి అప్పలరాజు, అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్, కార్య నిర్వహణ కార్యదర్శులు మీసాల సత్యనారాయణ, శరగడం అప్పా రావు, కార్యదర్శులు పి. దొరబాబు, పి. సురేష్, పి. అప్పలనరసింహ మూర్తి, రైతు ప్రధాన కార్యదర్శిడిఏఎన్.రాజు, సీనియర్ నాయకులు గంధ్రెడ్డి సోంబాబు, మొల్లి లక్ష్మణరావు, పిళ్లా వెంకటరావు, బోయి వెంకటరమణ, బోయి రమాదేవి, టిఎన్‌టీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, రాష్ట్ర నాయకులు కనుమూరి లీలావతి, సతివాడ శంకర్ రావు, పద్మనాభం మండల పార్టీ అధ్య క్షులు కోరాడ రమణ, ఆనంద పురం మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీను, టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లెంక సురేష్, 1వ వార్డ్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, 2వ వార్డ్ అధ్యక్షులు బడికట్టం నీలకంఠం, 4వ వార్డ్ అధ్యక్షులు పాసి నరసింగరావు, 5వ వార్డ్ అధ్యక్షులు పి. సత్యనారాయణ, 6వ వార్డ్ అధ్యక్షులు పోతిన ఎల్లంనాయుడు, 7వ వార్డ్ అధ్యక్షులు పి. నరసింగరావు, 34వ వార్డ్ వాసుపల్లి రాజు, 98వ వార్డ్ అధ్యక్షులు పంచదర్ల శ్రీను, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రొంపల్లి పంచాయతీ లో ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇవ్వాలి

## సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దీసరి గంగరాజు



అనంతగిరి : అనంతగిరి మండల పరిధిలో గల మారుమూల రోంపల్లి పంచాయతీలో పంచాయతీ కరకవలస, చిన్న కోనేల, బూరుగ, పసిని, గ్రామాల్లో గిరిజనులు సాగులో ఉన్న ఫారెస్టు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఆందోళన, ధర్నా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ అనంతగిరి మండలం పరిధిలో గల మారుమూల రోంపలీ పంచాయతీ కరకవలస. చిన్న కోనేల. బూరగా. పసిని. గూడెం దబ్బలపాడు గ్రామాల్లో గిరిజనులు తరతరాలుగా సాగు చేస్తున్న రైతులకు (గిరిజనులు) 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల భూమిని ఇవ్వాలని ఫారెస్టు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అనేక సార్లు అనంతగిరి తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేయడం జరిగింది గిరిజనులు సాగులో ఉన్న భూములకు కూడా పట్టాలు ఇవ్వకుండా కొన్ని అభ్యంతరాల కారణంగా తిరస్కరించబడ్డాయి. గిరిజనులను సాగు హక్కు కల్పించాలని ప్రభుత్వం చెబుతోంది మరోవైపు అధికారులు భూముల నుండి తొలగిపొమని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కొండ కోనల్లో గిరిజనుల జీవనాధారం పోడు భూములే అటువంటి పోడు భూముల నుండి గిరిజనులను దూరం చేస్తే గిరిజనుల జీవన విధానం ఎలా సాగుతుంది. దానికి ప్రత్యామ్నాయం లేదు. కాబట్టి గిరిజనులకు చట్ట ప్రకారం పట్టాలు ఇచ్చుటకు చర్యలు తీసుకుని పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరుగుతుంది ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నది అనేక సార్లు మండల అధికారులకు పంచాయతీ సెక్రటరీ రమణ దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. నిధులు మాత్రం యధావిధిగా ఏ సంవత్సరంలో బడ్జెట్ అ సంవత్సరం నిధులు ఖర్చు అయినట్లు రికార్డుల్లో నమోదు అవుతున్నాయి. గిరిజనులకు మంచినీరు అందిన దాఖలాలు లేవు ఏళ్ల తరబడి చూస్తం, చేస్తాం అని చెప్పడం తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదు. గత సంవత్సర కాలం నుండి కరకవలస, బూరుగ, చిన్న కోనేల గ్రామాల్లో పదుల సంఖ్యలో వింత వ్యాధితో ఉబ్బుకామేర్లతో మరణించారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫారెస్టు పోడు భూములకు పట్టాలు, తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు జన్ని. సుబ్బారావు. సోమేల. అప్పలరాజు (వార్డు మెంబరు చిన్న కోనేల) కోట పర్తి. గంగులు. జన్ని. సన్యాసి. కోటపర్తి. సింహాచలం. పోలరాజు. గిరిజనులు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో ధర్నాకు తరలి రావాలి




అచ్యుతాపురం : యలమంచిలిలో తలపట్టిన ధర్నాకు ఫ్యాప్టో బాగస్వామ్య సంఘాల ఉపాధ్యాయులంతా తరలిరావాలని మండల ఫ్యాప్టో నాయకులు పిలుపునిచ్చారు. గురువారం హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జగదేశ్వరరావు అధ్యక్షతన ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శ్రీలక్ష్మి, సబ్బారపు నూకరాజు, శ్రీనివాసరాజు, డిటిఎఫ్ నాయకులు ధోని నూకరాజు, మారిశెట్టి వెంకటప్పారావు, ఎస్‌టియు నాయకులు మద్దిల నానాజీ, జి.ఎస్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# ప్రతి అడుగు మంచి జరగాలనే...

## జిల్లాలో 5,635 మందికి రూ.8.45 కోట్ల ఆర్థిక సహాయం



శ్రీకాకుళం : మంచి జరగాలనే ఆశయంతో ప్రతి అడుగు వేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కాపు నేస్తం పథకం కింద మహిళలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం గురువారం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆర్థిక సహాయంతో సొంత కాళ్లపై నిలబడతారని అన్నారు. 18 నుండి 45 సంవత్సరాల వయస్సు బాధ్యతాయుతమైన వయస్సు అని, వారికి తోడుగా ఉండుటకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. 12,126 కోట్ల రూపాయలను నేరుగా అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల ఖాతాల్లో జమ చేసామని చెప్పారు. కాపు నేస్తం కార్యక్రమంలో ఈ ఏడాది 3,27,244 మందికి రూ.490.86 కోట్లను జమ చేస్తున్నామని, రెండు విడతల్లో రూ.981.88 కోట్లను ఆర్థిక సహాయంగా అందించామని ఆయన వివరించారు. అర్హత ఉన్నవారు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పరాదనే ఆశయంతో ఉన్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ కాపు నేస్తం కార్యక్రమం క్రింద జిల్లాలో 8.45 కోట్ల రూపాయలను 5,635 మంది లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకి చెందిన 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల మహిళల జీవనోపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలు పెరుగుదల, ఆర్థిక సాధికారత సాధించడం కోసం కాపు నేస్తం పథకం కింద ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుంది. ప్రతి ఏడాది 15 వేల రూపాయలు చొప్పున 5 సంవత్సరాలకు 75 వేల రూపాయలను అక్క చెల్లెమ్మలకు అందించుటకు ఈ పథకాన్ని రూపకల్పన చేశారు. జిల్లాలో మొదటి విడతగా 2020 జూన్ 24వ తేదీన 5,786 మంది లబ్ధిదారులకు 8.68 కోట్ల రూపాయలను అందించడం జరిగింది. ఈ ఏడాది 5,635 మందికి రూ.8.45 కోట్ల ఆర్థిక సహాయం గురువారం విడుదల చేయడం జరుగుతోంది. నిర్దేశిత వయస్సు కలిగి ఉండటంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన కుటుంబాలు నెలకు 10 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 12 వేల రూపాయల వరకు ఆదాయం కలిగి ఉన్నవారు అర్హులు.

ఆమదాలవలస మండలంలో 107 మంది లబ్ధిదారులు, ఆమదాలవలస అర్బన్ 145, బూర్జ 42, పొందూరు 66, సరుబుజ్జిలి 75, ఎచ్చెర్ల 133, జి సిగడాం 499, లావేరు 610, రణస్థలం 367, ఇచ్ఛాపురం 60, ఇచ్ఛాపురం అర్బన్ 58, కంచిలి 204, కవిటి 31, సోంపేట 124, జలుమూరు 87, నరసన్నపేట 77, పోలాకి 6, సారవకోట 79, భామిని 48, పాలకొండ 64, పాలకొండ అర్బన్ 86, సీతంపేట 5, వీరఘట్టం 65, మందస 161, పలాస 38, పలాస-కాశీబుగ్గ అర్బన్ 163, వజ్రపుకొత్తూరు 36, హిరమండలం 132, కొత్తూరు 62, ఎల్.ఎన్.పేట 70, మెళియాపుట్టి 55, పాతపట్నం 137, ఆర్.ఆమదాలవలస 149, రాజాం 194, రాజాం అర్బన్ 291, సంతకవిటి 297, వంగర 48, గార 29, శ్రీకాకుళం 69, శ్రీకాకుళం అర్బన్ 248, కోటబొమ్మాళి 143, నందిగాం 76, సంతబొమ్మాళి 113, టెక్కలి 86 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారని జిల్లా కలెక్టర్ తెలిపారు.



ఈ సందర్భంగా లబ్దిదారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పలరాజు, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ చెక్కులను లాంఛనంగా పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కంబాల జోగులు, గొర్లె కిరణ్ కుమార్, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, వివిధ కార్పొరేషన్ల అధ్యక్షులు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. శ్రీరాములు నాయుడు, బిసి కార్పొరేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ జి. రాజారావు, కాపు నేస్తం లబ్ధిదారు ద్వారపు ప్రసన్న కుమారి., పంగ భావాజి నాయుడు, సురంగి మోహన రావు, చౌదరి సతీష్, నాగ లక్ష్మి తదితర అధికార అనధికారికారులు పాల్గొన్నారు

# ఆసుపత్రి సచివాలయంలను సందర్శించిన ఎమ్మెల్యే గణబాబు



ములగాడ : పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 58 వ వార్డు లోని సచివాలయాన్ని, శ్రీహరిపురం గుల్లల పాలెం జీవీఎంసీ ఎఫ్ ఆర్ యు ఆస్పత్రిని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే గణబాబు గురువారం సందర్శించారు. సచివాలయ సిబ్బందితో ప్రజలకు అందిస్తున్న పలు సేవలపై ఆరా తీశారు. పార్టీలకతీతంగా ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు. శ్రీహరిపురం గుల్లల పాలెం గవర్నమెంట్ హాస్పిటల్ ఎఫ్ ఆర్ యు యూనిట్ లో ఉన్న డాక్టర్స్ సిబ్బందితో మాట్లాడి వ్యాక్సినేషన్ అలాగే చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు సకాలంలో మెరుగైన చికిత్సను అందించాలని, రోగుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించ వద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గణబాబుతో పాటు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా సింహాద్రి నాధుని కి స్వర్ణ పుష్పార్చన - నిత్య కళ్యాణం సేవలు



సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో గురువారం నాడునిత్యసేవలు అయనటువంటి స్వామి కళ్యాణోత్సవం మరియు స్వర్ణపుష్పార్చన సేవలు వైదికులు వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ చేసి స్వర్ణ సంపెంగ లతో అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి సేవలో పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడా 114వ ఫౌండేషన్ పురస్కరించుకుని కోవిడ్-19 యోధులకు సత్కారం



విశాఖపట్నం : బ్యాంక్ ఆఫ్ బరోడా 114వ ఫౌండేషన్ రోజు పురస్కరించుకొని కొవిడ్-19 యోధులను సత్కరించింది. త్వరలో ప్రారంభించబోయే "బ్యాంక్ ఆఫ్ బరోడా వరల్డ్" మొబైల్ అప్లికేషన్‌ను ప్రకటించింది ముంబై, జూల్ 21, 2021: దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ యొక్క 114వ ఫౌండేషన్ దినోత్సవం సందర్భంగా బ్యాంక్ -పాన్-ఇండియా యొక్క మొత్తం 18 జోన్లలో కొవిడ్-19 యోధులను సత్కరించడం జరిగినది. ప్రతి జోన్లో మహమ్మారి సమయంలో సమాజం పట్ల ఆదర్శప్రాయమైన ధైర్యం, అభిరుచి మరియు అంకితభావాన్ని చూపించిన వారిని కోసం సేవచేసిన ఉద్యోగులను గుర్తించింది. బ్యాంక్ నుండి కోవిడ్ యోధుల సన్మానంతో పాటు, మహారాష్ట్రలోని ముంబైలో ఇండియన్ రైల్వేలో పాయింట్స్ గా పనిచేస్తున్న శ్రీ మయూర్ షెల్కేను కూడా సత్కరించారు. ముంబాయికి సమీపంలో ఉన్న వంగని రైల్వే స్టేషన్ వద్ద రాబోయే రైలు ముందు రైల్వే ట్రాక్ పై పడబోతున్న ఆరేళ్ళ చిన్నారిని మరణం నుండి కాపాడటానికి శ్రీ షెల్కే తన ప్రాణాలను పణంగా పెట్టాడు. 114 "ఫౌండేష్ డే యొక్క థీమ్" 140 మిలియన్ల కస్టమర్ల "విలువ" మరియు నమ్మకం బ్యాంక్. ఇది బ్యాంక్ ప్రసిద్ధి చెందిన అదే విశ్వసనీయ సేవతో కస్టమర్ అనుభవాన్ని మరియు మెరుగైన ఉత్పత్తులను అందించే సామర్థ్యం గురించి. తదుపరి తరం డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్ ఫామ్ అయిన త్వరలో ప్రారంభించబోయే "బ్యాంక్ ఆఫ్ బరోడా వరల్డ్"ను కూడా బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రకటించింది. "బ్యాంక్ ఆఫ్ బరోడా వరల్డ్" అనేది బ్యాంకు యొక్క డిజిటల్ పేస్ మరియు ఆధునిక మొబైల్ అప్లికేషన్, దాని సాధారణ ఉత్పత్తులు మరియు సేవలను ఒక సాధారణ డిజిటల్ గొడుగు బ్రాండ్ క్రింద తిరిగి సమూహపరుస్తుంది. 114వ ఫౌండేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సంజీవ్ చాధా, మేనేజింగ్ డైరక్టర్ & సిఇఓ మాట్లాడుతూ "మా ఉద్యోగులు అసాధారణమైన ధైర్యాన్ని చూపించారు మరియు వినియోగదారులకు సేవ చేశారు. ఈ ప్రయత్న సమయాల్లో బలానికి మూలస్తంభాలుగా ఉన్న మా సిబ్బంది చేసిన సేవలు మరియు త్యాగాలను మేము కృతజ్ఞతగా అంగీకరిస్తున్నాము. ఈ శుభదినమున, మేము తరువాతి తరం, సమగ్ర డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్ ఫామ్ "బ్యాంక్ ఆఫ్ బరోడా వరల్"ను కూడా మీ ముందుకు తీసుకువస్తాము. ఇది బ్యాంక్ యొక్క కస్టమర్ సెంట్రిక్, ప్రోగ్రసివ్ మరియు ప్రపంచ విలువలను వ్యక్తీకరించడం. "బ్యాంక్ ఆఫ్ బరోడా వరల్డ్" డిజిటల్ ప్రొడక్ట్ డెలివరీని బ్యాంకును కొత్త తరం బ్యాంకుగా మార్చడానికి సహాయపడుతుంది." "బాబ్ వరల్డ్"కు యూట్యూబ్ లింక్ : https:// youtu.be/rl FhJSC-ABQ బ్యాంక్ ఆఫ్ బరోడా గురించి: 1908 జూలై 20న స్థాపించబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా ("ది బ్యాంక్") ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకింగ్ మరియు ఆర్థిక సేవల సంస్థ. ప్రధాన కార్యాలయం భారతదేశంలోని గుజరాత్ లోని వడోదర (గతంలో బరోడా అని పిలిచేవారు). బ్యాంక్ ఆఫ్ బరోడా భారతదేశపు ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు, ఇది స్వయం సేవా మార్గాల మద్దతుతో బలమైన దేశీయ ఉనికిని కలిగి వున్నది. బ్యాంక్ పంపిణీ నెట్ వర్క్ లో 8200 పైబడి శాఖలు, 11600 పైబడి ఎటిఎంలు, స్వీయ-సేవ ఛానెల్ మద్దతు ఉన్న నగదు రీసైక్లర్లు మరియు 23000 మంది వ్యాపార కరస్పాండెంట్లు కలిగివున్నది. . 19 దేశాలలో విస్తరించి ఉన్న 96 శాఖలు/అనుబంధ సంస్థల నెట్ వర్క్స్ బ్యాంక్ గణనీయమైన అంతర్జాతీయ ఖ్యాతి కలిగి ఉంది. బ్యాంక్ పూర్తిగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఫైనాన్సియల్ సొల్యూషన్స్ లిమిటెడ్తో సహా అనుబంధ సంస్థలను కలిగి ఉంది. (గతంలో బ్యాంక్ ఆఫ్ బరోడా కార్డ్స్ లిమిటెడ్), బ్యాంక్ ఆఫ్ బరోడా క్యాపిటల్ మార్కెట్స్ మరియు బరోడా అసెట్ మేనేజ్ మెంట్ ఇండియా లిమిటెడ్. బ్యాంక్ ఆఫ్ బరోడా జీవిత బీమా కోసం జాయింట్ వెంచర్లను కలిగి ఉంది. ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మరియు ఇండియా ఇనాడెల్ట్ లిమిటెడ్, మౌళిక సదుపాయాల ఫైనాన్సింగ్ లో నిమగ్నమై ఉన్నాయి. ది నైనిటల్ బ్యాంక్ లో బ్యాంక్ 98.57% కలిగి ఉంది. బరోడా ఉత్తరప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, బరోడా రాజస్థాన్ గ్రామీణ బ్యాంక్ మరియు బరోడా గుజరాత్ గ్రామీణ బ్యాంక్ అనే మూడు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను కూడా బ్యాంక్ స్పాన్సర్ చేసింది.

# సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి

అధికారులను గ్రూపులుగా విభజించి ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, ఇళ్ళ లోనికి వర్షపు నీరు చేరకుండా చేయాలని, వర్షపు నీరు రోడ్లపై నిల్వలేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ (CLAP) పథకంలో భాగంగా పారిశుధ్య పనులు మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, ముఖ్యంగా యూజర్ చార్జీలు చాలా మందకొడిగా వసూలు జరుగుతున్నాయని, యూజర్ చార్జీలు వసూలు వేగవంతం చేయాలని, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు చెత్త తరలించే వాహనాలు ఇవ్వడం జరుగుతుందని, మోడల్ వార్డులో తడి-పొడి చెత్తను సేకరణ కొరకు చెత్త డబ్బాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతీ మోడల్ వార్డులో మార్పు కనిపించాలని ఆదేశించారు. ఎంఎ యుడి ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మి మాట్లాడుతూ, క్లీన్ ఆంధ్రప్రదేశ్S లో భాగంగా మోడల్ వార్డుల్లో పారిశుద్ధ్య పనులు పరిస్థితులపై ఆరా తీశారు. వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు లైన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఐ.ఇ.సి యాక్టివిటీస్, పారిశుద్ధ్య పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త నిర్వహణపై యూజర్ చార్జీలు పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్.డబ్ల్యూ.ఎం.నకు పిపిపి పద్ధతి ద్వారా పిలిచిన టెండర్లు ఖరారు ఎంత వరకు వచ్చింది అని ఆరా తీశారు. మూలధనం విలువపై ఆస్తి పన్ను పెంపునకు కౌన్సిల్ ఆమోదాలు 30 రోజుల్లో సిడిఎంఎ అఫీసుకు పంపవలసి ఉండగా, ఇంకా కొంతమంది పంపలేదు. వెంటనే ప్రత్యేక కౌన్సిల్ మీటింగ్ ఏర్పాటుచేసుకొని కౌన్సిల్ ఆమోదాలు పంపించాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ లో ఉన్న ఫైల్సు లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌళిక సదుపాయాల కల్పించాలని ఆదేశించారు. జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన మాట్లాడుతూ చెత్త నిర్వహణ చేయుటకు యూజర్ చార్జీలు ఇప్పటికే మొదలు పెట్టామని, జివిఎంసి పరిధిలో అన్ని వార్డులలో యూజర్ చార్జీలు వసూలు జరుగుతుందని, చెత్తను తరలించేందుకు వాహనాలు వెళ్ల లేని ప్రాంతాలలో, పుష్ కార్ట్ ల ద్వారా చెత్తను సేకరిస్తున్నామని, తడి-పొడి చెత్త సేకరణకు ప్రజలకు ఇప్పటికే చెత్త డబ్బాలు ఇవ్వడం జరిగిందని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. పెండింగు లో ఉన్న ఎల్.ఆర్.ఎస్. ఫైల్స్ పై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

# నేడు సాయంత్రం ద్వితీయ ఇంటర్ ఫలితాలు

అర్థం కాక కొంత ఒత్తిడికి గురయ్యారు. పదో తరగతి విద్యార్థులు ఇంటర్‌లో చేరడంతో జేఈఈ పాఠ్యాంశాలపై ఆన్‌లైన్ తరగతులు కొనసాగుతున్నాయి. రోజువారీ పరీక్షలు ఒక పక్క, పది పరీక్షలు ఎప్పుడు ఉంటాయో అనే ఒత్తిడి మరో పక్క కొనసాగింది. ఇంటర్మీడియట్ రెండో ఏడాది విద్యార్థులు ఎంసెట్, జేఈఈ లాంటి పోటీ పరీక్షలు, అకడమిక్ పరీక్షలకు రెండింటినీ సమన్వయం చేసుకోవడంలో కొంత ఒత్తిడికి గురయ్యారు. ఇంటర్మీడియట్ పరీక్షలను మే 5 నుంచి నిర్వహించేందుకు మొదట ఇంటర్ విద్యామండలి షెడ్యూలు విడుదల చేసింది. కరోనా కేసుల సంఖ్య భారీగా పెరగడంతో పరీక్షలను వాయిదా వేసింది. తర్వాత జులై మొదటివారంలో నిర్వహించాలని భావించారు. కరోనా నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లతో సంతృప్తి చెందకపోతే పరీక్షలకు అనుమతించబోమంటూ సుప్రీంకోర్టు ప్రభుత్వానికి విస్పష్టంగా తెలిపింది. పరీక్షల ప్రక్రియ మొత్తాన్ని జులై 31లోగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. పరీక్షల ప్రక్రియ మొత్తం పూర్తి చేసేందుకు 40 రోజులు, పరీక్షల షెడ్యూలు ప్రకటనకు ముందు విద్యార్థులకు 15 రోజుల సమయం ఇవ్వాల్సి ఉంటుందని.. ఇంత తక్కువ సమయంలో పరీక్షలు నిర్వహణ, మూల్యాంకనం, ఫలితాలు ఇవ్వడం సాధ్యం కానందున పది, ఇంటర్ పరీక్షలు రద్దు చేస్తూ ఏపీ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

# మధురవాడ ట్రాఫిక్ ప్రక్షాళనకు శ్రీకారం


**- జెడ్‌సి ఆధ్వర్యంలో పలు శాఖల అధికారుల సమావేశం - ఫుట్‌పాతులపై ఉన్న వ్యాపారులను తొలగింపుకు ఆదేశం**

**- 5 డిపార్ట్మెంట్‌ల తో ప్రత్యేక ప్రణాళిక - ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్న టాస్క్‌ఫోర్స్**



మధురవాడ : మధురవాడ పరిసర ప్రాంతాల్లో గత కొన్ని రోజులగా రాకాసి రహదారులపై జరుగుతన్న ప్రమాదాలపై అధికారులు ప్రేత్యేక ప్రణాళిక సిద్ధంచేశారు, మహా విశాఖ జోన్ 2 పరిధి జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో గురువారం పోలీస్, విద్యుత్, జాతీయ రహదూరాల అధికారులతో జోనల్ కమిషనర్ రాము సమావేశం నిర్వహించారు, ప్రధానంగా వాహన చోదకుల భద్రత పై పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జెడ్సి రాము మాట్లాడుతూ ఫుట్ పతులపై అక్రమంగా వున్నా బడ్డీలను వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు, అన్ని శాఖ అధికారుల సమన్వయంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ని ఏర్పాటు చేశామన్నారు. 5 డిపార్ట్మెంట్ ల నుంచి 11 మంది సిబ్బంది ప్రతి రోజు ఉదయం 9 నుంచి 10 వరకు మరియు సాయంత్రం 4 నుంచి 5 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తారని వాళ్ళు ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే పీఎంపాలెం ట్రాఫిక్ సిఐ విజయకుమార్ మాట్లాడుతూ రాత్రికి రాత్రే అక్రమంగా ఫుట్ పతులు పై అలాగే ప్రధాన రహదారులలో ఇరువైపులా బడ్డీలు అక్రమంగా ఏర్పాటు చేస్తున్నారని అందువలనే ట్రాఫిక్ జటిలంగా మారుతుందని తెలిపారు. అనంతరం పీఎంపాలెం సిఐ రవికుమార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా బడ్డీలు పెట్టిన, ఫుట్ పాతులు ఆక్రమించిన చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని తెలిపారు. అనంతరం అధికారులు, సిబ్బంది మధురవాడ ఎస్ బి ఐ బ్యాంకు, మధురవాడ మార్కెట్ తదితర ప్రాంతాల్లో పర్యటించి వ్యాపారులకు పలు సూచనలు చేశారు అలాగే ఫుట్ పాతులను ఆక్రమించిన వారిపై అపరాధరుసుము విధించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ భాస్కర రావు, టీపీఓ లు ప్రసాద్, రఘునాధ్, మధురవాడ విద్యుత్ శాఖ ఏఈ, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వైసీపీ 6 వార్డ్ అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, గాదె రోశిరెడ్డి, వాండ్రాసి రవి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలు అందుకున్న సీదిరి అప్పలరాజు




పలాస : రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య శాఖ మంత్రిగా సీదిరి అప్పల రాజు ప్రమాణ స్వీకారం చేసి గురువారానికి సంవత్సరకాలం అయిన సందర్భంగా శ్రీకాకుళం జిల్లాలో రాజన్న యువసేన రాష్ట్ర అధ్యక్షుడు మల్లా రవికుమార్, ఉపాధ్యక్షుడు వాసుపల్లి సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా మొదటి ప్రమాణ స్వీకార వార్షికోత్సవలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీదిరి అప్పల రాజు కు యువత అధిక సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో గుణ మన్మధరావు, శ్రీను, కొర్రయి శ్రీకాంత్, దిలీప్ కుమార్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మంత్రి సీదిరి అప్పల రాజు సీదిరి శ్రీదేవి కి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.



# సముద్రతీర వ్యాపార ప్రగతికి ప్రభుత్వం ప్రోత్సాహం

- మినీ ఓడరేవుల అభివృద్ధి ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు
- మత్స్యకారులే మార్గదర్శకులు
- రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



విశాఖపట్నం : సముద్ర తీర ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాల ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పేర్కొన్నారు. మారిటైమ్ బోర్డు చైర్మన్గా ఇటీవల ప్రభుత్వం ద్వారా నియమితులైన కాయల గురువారం సీతమ్మధారలో కె.వి.ఆర్ ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మినీ వాడరేవు ల అభివృద్ధి pai రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. తద్వారా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఫిషింగ్ హార్బర్ లు నిర్మాణాలు, అదేవిధంగా మత్స్య పరిశ్రమ కు మరింత చేయూత ఇచ్చేందుకే ప్రభుత్వం అనేక ప్రణాళికలు రూపొందిస్తున్న దన్నారు. ఉత్తరాంధ్ర సారధి విజయసాయిరెడ్డి సారథ్యంలో అంతా అంకితభావంతో పని చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి అదే విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకువస్తామని కాయల తెలియజేశారు. తనపై నమ్మకంతో ప్రతిష్టాత్మకమైన మారిటైం చైర్మన్గా పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పార్టీ జాతీయ నాయకులు విజయసాయిరెడ్డి, పార్టీ క్యాడర్ అందరికీ కూడా కాయల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో కాయల మిత్రమండలి ప్రతినిధులు కాయల సూరారెడ్డి, రామకృష్ణా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రవి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'కాయల' కు ఘన స్వాగతం

## - షీలానగర్ నుంచి అభిమానుల భారీ ర్యాలీ





గోపాలపట్నం : ప్రతిష్టాత్మకమైన మారిటైమ్ బోర్డు చైర్మన్ గా నియమితులై తొలిసారి నగరానికి విచ్చేసిన కాయల వెంకటరెడ్డి కి షీలా నగర్ వద్ద అభిమానులు, ఆత్మీయులు ఘనంగా స్వాగతం పలికారు. అమరావతి నుంచి రోడ్డు మార్గంలో విశాఖ వచ్చిన కాయల వెంకటరెడ్డిని అభిమానులు షీలా నగర్ వద్ద పుష్పగుచ్ఛం, పూలదండలతో ముంచెత్తారు.

ఈ సందర్భంగా కాయల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఉత్తరాంధ్ర సారధి విజయసాయిరెడ్డి ల్ల ప్రోత్సాహం, అభిమానులు, ఆత్మీయుల చేయూతను తానెప్పుడూ మరువలేం అన్నారు . అనంతరం షీలానగర్, ఎన్ఏడి కొత్త రోడ్డు, కంచరపాలెం, తాటిచెట్లపాలెం ల మీదుగా సీతమ్మధార కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. మార్గమధ్యలో పలువురు కార్పొరేటర్లు ,అభిమానులు, వైసీపీ కార్యకర్తలు కాయలకు విజయ తిలకాన్ని దిద్ది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాయల వెంకటరెడ్డి మిత్రమండలి ప్రతినిధులు కే. సూరారెడ్డి ,మహేశ్వర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, బాల్రెడ్డి,సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**- విశాఖ ను ఐకాన్ సిటీగా చేయడమే జగన్ లక్ష్యం**

మారిటైం బోర్డ్ ఏపీ రాష్ట్ర చైర్మన్ గా పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రావడానికి కారణం అయిన విజయసాయి రెడ్డి కి ధన్యవాదములు. మిత్రులు, శ్రేయోభిలాషి లుకుధన్యవాదములు.ఉత్తర నియోజక వర్గం పై జగన్మోహనరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖ ను ఐకాన్ సిటీ గా తీసుకెళ్ళడానికి ముఖ్యమంత్రి ప్రయత్నం. విశాఖ ను న్యూ యార్క్ ని చేద్దామని ముఖ్యమంత్రి చెప్పారు. 14పోర్ట్ లకు సంబంధించిన గురుతర బాద్యత నాపై వుంది. కొత్త పరిశ్రమ లు, ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పనకు కృషి. ముఖ్యమంత్రి ఆలోచన లుకు అనుగుణంగా పని చేస్తాం. ప్రతీ కార్యకర్తకు ప్రాధాన్యత. జీవితాంతం ముఖ్యమంత్రి తోనే ప్రయాణం. ఈ మారిటైం బోర్డ్ పరిది 974కి.మి. దేశంలో అతి పెద్ద తీర ప్రాంతం ఇది. రాష్ట్రన్ని పోషించగల సామర్థ్యం తీరప్రాంతానికి వుంది. ముప్పై వేల కోట్లు సుమారు తో పోర్ట్ ల నిర్మాణానికి ప్రణాళిక ఇప్పటికే సిద్ధం చేశారని మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయలు వెంకటరెడ్డి తెలియజేశారు.



**మారిటైం బోర్డు చైర్మన్ గా నియమితులై గురువారం నగరానికి వచ్చిన కాయల వెంకటరెడ్డి ని సీతమ్మధార కార్యాలయం లో విశాఖపట్నం - కాకినాడ పెట్రొలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభకాంక్షలు తెలియజేశారు.**

# విశాఖలో ట్రైబ్యునల్ ప్రతిపాదన లేదు...

న్యూఢిల్లీ : విశాఖపట్నంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ ఏర్పాటు ప్రతిపాదన ఏదీ ప్రస్తుతానికి ప్రభుత్వం వద్ద లేదని ప్రధాన మంత్రి కార్యాలయ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో పదవీ విరమణ చేసిన వారితో సహా వేలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ను నగరంలో ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉందా అని రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి పై విధంగా జవాబిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హైకోర్టు ఉన్నచోట కేంద్ర ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికపైన సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ను నెలకొల్పవచ్చు. ట్రైబ్యునల్ నిబంధనలకు లోబడి శాశ్వత బెంచ్ ఏర్పాటు ఆవశ్యకత, కేసుల పరిష్కారం వంటి అంశాల ప్రాతిపదికపైన ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

# 27 నుంచి ఆర్కిటెక్చర్ అధ్యాపకులకు గీతం ఎఫ్‌డిపి



సాగర్‌నగర్ : దేశంలోని ఆర్కిటెక్చర్ కోర్సు బోధించే అధ్యాపకులకు, ఆర్కిటెక్చర్ వృత్తి నిపుణులకు బహుళ అంతస్తులతో నిర్మించే నిలువెత్తు కట్టడాలలో సహజ సిద్ధమైన వెంటిలేషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మరియు దేశంలోని ఆర్కిటెక్చర్ కళాశాలలకు అనుమతులు మంజూరు చేసే కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సంయుక్తంగా జులై 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి)ను నిర్వహించనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించిన ప్రత్యేక సమాచార పత్రాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.మోహన్ గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆర్కిటెక్టర్ అద్యాపకు లకు గీతం నుంచి శిక్షణ ఇవ్వాలని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ సెంటర్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ కె.మోహన్ మాట్లాడుతూ నిలువెత్తు భవన నిర్మా ణంలో సహజ సిద్ధమైన వెంటిలేషన్ పద్దతులను అవలంభించడం వల్ల ఎయిర్ కండిషన్ వాడకాన్ని తగ్గించ వచ్చునన్నారు. నిలువెత్తు బహుళ అంతుస్తుల నిర్మాణం వల్ల ఆ భవనాలపై వివిధ దిశల నుంచి గాలి వత్తిడి ప్రభావం చూపుతుందన్నారు. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. గీతంలో జరిగే ఎఫ్.డి.పి పై దేశ,విదేశీ నిపుణులు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఇందులో పాల్గొనదలిచిన వారు జులై 24వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవలసిందిగా సూచించారు.

# భారత్ ఒలింపిక్ విజేత కావాలి




శ్రీకాకుళం : భారత్ ఒలింపిక్ విజేత కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య శాఖ మంత్రి డా. సీదిరి అప్పల రాజు, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఇతర ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. టోక్యో ఒలింపిక్ క్రీడలలో పాల్గొనుటకు వెళుతున్న క్రీడాకారులకు సంఘీభావం ప్రకటించే 'చీర్ అప్ ఇండియా ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి , స్పీకర్, పశుసంవర్ధక మత్స్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. టోక్యో ఒలింపిక్స్ లో భారత్ ఘన విజయాన్ని సాధించాలని రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఆకాంక్షించారు. టోక్యో ఒలింపిక్స్ లో రానించాలనేది తన ఒక్కడి ఆకాంక్ష మాత్రమే కాదని 130 కోట్ల భారత ప్రజల ఆకాంక్ష అని అన్నారు. 18 క్రీడాంశాల్లో 127 మంది బరిలోకి దిగుతున్నారని, ఒలింపిక్స్ చరిత్రలో భారత్ తరపున ఇదే అతిపెద్ద బృందమని తెలిపారు. కోచ్ లు, సహాయక సిబ్బంది, అధికారులతో కలిపి మొత్తం 228 మంది ఈ ఒలింపిక్స్ లో భారతదేశం తరపున పాల్గొంటున్నారని అన్నారు. ఐదేళ్ల క్రితం భారీ అంచనాలతో రియో ఒలింపిక్స్ లో పాల్గొన్న భారత బృందం కేవలం రెండు పతకాలతో తిరిగి వచ్చిందనీ, ఈ సారి టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్)ను రూపొందించి ఒలింపిక్స్ లో పతకాలు సాధించే సత్తా ఉన్న క్రీడాకారులను ఎంపిక చేసి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించిందని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో భారత క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తుందటం, మేటి క్రీడాకారులను ఓడించడం పతకాలు సాధిస్తారని, టోక్యో ఒలింపిక్స్ లో కూడా విజయ పరంపర కొనసాగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈసారి ఒలింపిక్స్ లో భారత్ పతకాల సంఖ్య రెండంకెలు దాటుతుందని అందరూ విశ్వసిస్తున్నారని కృష్ణదాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, కంబాల జోగులు, బీసీ కార్పొరేషన్ చైర్మెన్లు మామిడి శ్రీకాంత్, అందవరపు సూరిబాబు, దుక్క లోకేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్.శ్రీరాముల నాయుడు, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, డిఎస్డివో బి. శ్రీనివాస్ కుమార్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుందర్ రావు మాస్టర్, సూరి బాబు, కొమర భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com